


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 16 అక్టోబర్ 2025 15 పేజీలు


## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు

# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- 48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సొమ్ము, బోనస్ జమ
- 8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- ప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రమూ చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)







## కార్యకర్తల అభిప్రాయం మేరకే

# జిల్లా అధ్యక్షుల ఎన్నిక

- ఏఐసీసీ అబ్సర్వర్ మన్నె శ్రీనివాస్
- విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల అభీష్టం మేరకే జిల్లా అధ్యక్షులు ఎన్నిక ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అబ్జర్వర్ మన్నే శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణం కోసం ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్షులు ఎన్నిక కోసం పార్టీ కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భారత దేశంలో కాంగ్రెస్ పార్టీకార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటాయన్న ఆయన, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ లాంటి నాయకులు ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి (మిగతా 2లో)

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- అక్టోబర్ 20 నుండి 31 వరకు నిర్వహణ
- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర డి.జి.పి గారి ఆదేశాల మేరకు, విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల తేది: 20-10-2025 నుండి తేది: 31-10-2025 వరకు 'పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' ఘనంగా నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. గతంలో పనిచేసిన కొంతమంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొని ప్రజలు కూడా శాంతియుతంగా జీవిస్తున్నారని కమీషనర్ పేర్కొన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా, ఈ పన్నెండు రోజుల పాటు కరీంనగర్ కమీషనరేటులోని పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీసు కమీషనర్ తెలిపారు. ప్రజలందరూ ఈ సంస్మరణ వారోత్సవాలలో పాల్గొని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ జీవితాలను అంకితం చేసిన అమరవీరులకు (మిగతా 2లో)

## రాజన్న ఆలయ అభివృద్దే

# ఎజెండాగా ముందుకెళ్తాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఆలయాభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులతో పాటు ఈనెల 19, 20న శృంగేరి పీఠాధిపతి శ్రీ విధిశేఖర భారతి తీర్థ స్వామి వేములవాడ పర్యటన నేపథ్యంలో బుధవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆలయ గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, (మిగతా 2లో)



# పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

- మద్దతు ధర పొందాలి
- కలెక్టర్ ఎం. హరిత
- పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఎం. హరిత సూచించారు. 2025-26 పత్తి కొనుగోలు పై జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, పోలీస్, అగ్నిమాపక శాఖ తదితర శాఖలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది జిల్లాలో 5 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అది. కారులు అంచనా వేశారని తెలిపారు. గత ఏడాది (మిగతా 2లో)



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు.అత్యధికంగా వానాకాలం పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించు కోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 75 వేల ఎకరాల్లో వరి పంట సాగు అయిందని, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇదివరకే సిబ్బందికి శిక్షణ ఇచ్చామని, సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

నివాళులర్పించాలని పోలీస్ కమీషనర్ కోరారు. పోలీసు సంస్మరణ వారోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు.

అక్టోబర్ 20 – బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల పోస్టర్ల ప్రదర్శన.

అక్టోబర్ 21 – అమరవీరుల దినోత్సవ కవాతు, వారి కుటుంబాలను సత్కరించడం, బహుమతుల ప్రదానం.

అక్టోబర్ 22 – పోలీసు ప్రధాన కార్యాలయంలో రెండు విభాగాలలో %ూూూ=ూ% సమావేశంలో ఆఫ్లైన్‌లో పోలీసు అధికారులకు వ్యాస రచన పోటీ, విద్యార్థులు, ప్రజలకు వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు, ఫోటోగ్రఫీ పోటీ కోసం ఆన్‌లైన్ లింక్‌ను ప్రారంభించడం.

అక్టోబర్ 23 – పోలీసు ప్రధాన కార్యాలయంలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన.

అక్టోబర్ 24 – మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ

అక్టోబర్ 25 – ప్రజలను కలుపుకుని పోలీసులు నిర్వహించిన సైకిల్ ర్యాలీ.

అక్టోబర్ 26 – పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను కలవడం, వారి సంక్షేమం గురించి తెలుసుకోవడం, పోలీసు అమరవీరుల విగ్రహాలకు నివాళులు అర్పించడం.

అక్టోబర్ 27 – హుజురాబాద్ డివిజన్ పోలీసులచే విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం. ఆయుధాల ప్రదర్శన, షీ టీమ్ అవగాహన, ట్రాఫిక్ నియమాలపై అవగాహన, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన, విద్యార్థుల కోసం పోలీస్ స్టేషన్లను సందర్శించడం – కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం.

అక్టోబర్ 28 – పోలీసు అమరవీరుల త్యాగాలు, ప్రస్తుత పరిస్థితిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీ, షార్ట్ ఫిల్మ్‌లు, ఫోటోగ్రఫీ పోటీల కోసం విద్యార్థులు, ప్రజలకు ఆన్‌లైన్ లింక్ ద్వారా వ్యాస రచన ముగింపు.

అక్టోబర్ 29 – పోలీసు ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది,

అక్టోబర్ 30 – ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన మొదటి ముగ్గురు విజేతలకు (వ్యాస పోటీ, షార్ట్ ఫిల్మ్,పోలీసులకు సంబంధించిన ఫోటోలు) బహుమతి పంపిణీ కార్యక్రమం.

అక్టోబర్ 31 – పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం కొవ్వొత్తుల ప్రదర్శన.

# రాజన్న ఆలయ అభివృద్దే ఎజెండాగా ముందుకెళ్తాం

(మొదటి పేజీ తరువాయి)

భక్తుల దర్శనాలు శృంగేరి పీఠాధిపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.76 కోట్లతో మొదటి దశలో ఆలయ అభివృద్ధి పనులు, రూ. 35 కోట్లతో నిత్యాన్నదాన సత్రం భవనం నిర్మాణం, రూ. 47 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి నేపథ్యంలో భక్తులకు ఆలయం ముందు భాగంలోని రావి చెట్టు కింద ఎల్ఈడీ తెర ఏర్పాటు చేసి స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. స్వామివారి రథంతో ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి ఆశీర్వాదం అందించారని, అట్లాగే ఆలయ ఆవరణలో రథాన్ని నిలిపి స్వామి వారి దర్శన భాగ్యం ఆశీస్సులు అందిస్తామన్నారు. ఆలయ అభివృద్ధిపై ప్రతి శుక్రవారం అధికారులతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి ఏ ఒక్కరి ఎజెండా కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రులతో పాటు భక్తుల సలహాలు సూచనలు ఆలోచనకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. శృంగేరి పీఠాధిపతి పర్యటన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అభివృద్ధి పనుల్లో భాగంగా భక్తుల సేఫ్టీ ని దృష్టిలో ఉంచుకొని దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా భక్తుల దర్శనాలు కోడె మొక్కులు ఇతర పూజలు కల్పించే విషయమై చర్చించినట్లు తెలిపారు. మరో రెండు వారాల్లో కళ్యాణకట్ట ఇతర కట్టడాలు కూల్చివేతలు పూర్తవుతాయనీ, ఒకవైపు కూల్చివేతలు మరోవైపు మహా మండపం నిర్మాణం పూర్తి కావాల్సి ఉందన్నారు. ఆలయ తూర్పు భాగంలో ఎల్ఈడి స్క్రీన్ పై స్వామివారి, అమ్మవారి, గణపతి దర్శనం కల్పిస్తామన్నారు. ఆలయంలో స్వామివారి ఏకాంత సేవల్లో మొక్కుబడి కోసం టికెట్లు తీసుకున్న భక్తుల గోత్రనామాలు చదివి పూజలు చేస్తారన్నారు. ఎల్. ఈ.డి స్క్రీన్ లపై స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవచ్చన్నారు. భీమేశ్వరాలయంలో సైతం ఆర్జిత సేవలు భక్తులకు అందుబాటులో ఉంటాయని తెల్పి చెప్పారు. ఈ సమావేశంలో వీటిఏడిఏ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ మహేష్ బి.గీతే, ఆలయ ఈ.వో రమాదేవి, ఆర్డీవో రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుని హుండీ ఆదాయం 46 లక్షల 84 వేలు

**సూర్య ధర్మపురి:**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం 46 లక్షల 84 వేల 46 రూపాయలు సమకూరినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం దేవస్థానంలోని హుండీలను విప్పి లెక్కింపగా జూన్ 26 నుండి అక్టోబర్ 15 వరకు 112 రోజులకు గాను ఈ ఆదాయం సమకూరగా 27 గ్రాముల మిశ్రమ బంగారం, 4.700 గ్రాముల మిశ్రమ వెండి, 26 విదేశీ నోట్లు సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా డివిజన్ పరిశీలకులు రాజమౌళి ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



## కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుల ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందని, సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరచడమే నన్నారు.దేశంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యిందన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రెడ్డి,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వేలుమల స్వరూప,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

(మొదటి పేజీ తరువాయి)

2,46,000 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని వెల్లడించారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. లికపాస్ కిసాన్‌లిలో రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని, మద్దతు ధర పొందేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పత్తి మద్దతు ధర పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, మార్కెటింగ్ అధికారి ప్రకాష్, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన ఉండాలి

**- గుండెపోటు సమయంలో గోల్డెన్ సెకండ్లు వృథా చేయొద్దు**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




గుండెపోటు సమయంలో అవలంబించవలసిన సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసిసికేషన్) పద్ధతిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఈనెల 13 నుండి 17 వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి సిపిఆర్ పై శిక్షణ నిర్వహిస్తున్నారు.బుధవారం ఈ కార్యక్ర మానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుండెపోటు సంభవించిన సమయంలో మొదటి కొన్ని గోల్డెన్ సెకండ్లు వృధా చేయొద్దని అన్నారు. ఈ సమయంలో సిపిఆర్ చేసినట్లయితే ప్రాణాన్ని రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.ఈ మధ్యకాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు సంభవిస్తుందని,అందువల్ల ప్రతి ఇంట్లోనూ కుటుంబ సభ్యులకు కూడా సిపిఆర్ పై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ప్రతి వ్యక్తికి సరైన పద్ధతిలో సిపిఆర్ విధానం తెలియాలని అన్నారు.ఈ సందర్భంగా సిపిఆర్ సమయంలో చేయవలసిన, చేయకూడని పనులను గురించి వైద్యులు డెమో ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల అడిషనల్ డీఎంఈ తక్కుద్దీన్ ఖాన్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవో నవీన, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.



# రాతితో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి

**- కాంక్రీటు, సిమెంటు వాడితే సహించేది లేదు - బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శైలజా రామయ్యకు వినతి**

**సూర్య, వేములవాడ**

వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని, సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా, సుదురా ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ టీఆర్ఎస్ పట్టణ శాఖ పేర్కొంది. బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యకి వినతి పత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో



కృష్ణ శిలాలు, నల్ల రాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని, భక్తి భావం పెంపొందుతుందన్నారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ గారు మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటు, కాంక్రీట్‌తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారని, దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారని, ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు ఉన్నారు.

# వినియోగదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం

**- రాష్ట అధ్యక్షులు తొగరి కరుణాకర్**

**సూర్య, వేములవాడ**

వినియోగదారుల సంక్షేమ సంఘం వేములవాడ నూతన కమిటీ నియామకం బుధవారం రోజున జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులుగా గుడిసె ప్రవీణ్, న్యాయ సలహాదారులుగా సీనియర్ న్యాయవాది బొడ్డ గంగరాజు, ఉపాధ్యక్షులుగా న్యాయవాది ముత్యం రాము గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపెల్లి వేణు, కోశాధికారిగా గున్నాల నరేష్, సంయుక్త కార్యదర్శిగా దూస రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా గద్దెపాక గౌరీశంకర్‌లను రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ నియామకం చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని గుడిసె ప్రవీణ్‌కు, కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం వేములవాడ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ఉన్న పలు సూపర్ మార్కెట్లు, సూపర్ మార్కెట్‌లు, గడువు ముగిసిన సరుకులను విక్రయించకూడదని, నాణ్యమైన వస్తువులనే విక్రయించాలని తెలిపారు. అలాగే పెట్రోల్ బంకులు వినియోగదారులకు ఉండాల్సిన సౌకర్యాలు, పెట్రోల్ పోయడంలో తక్కువ ప్రామాణికతతో పోయడం వల్ల వినియోగదారున్ని మోసం చేసినట్లే అవుతుందన్నారు. ఇతరత్రా వ్యాపార నిర్వాహకులు నకిలీ వస్తువులు విక్రయించకుండా, నాణ్యమైన వస్తువులనే ప్రజలకు అమ్మాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు లేనివి విక్రయించినట్లయితే సంభంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా ఉద్యమం చేస్తామని తెలిపారు. అలాగే ఎవరైనా వస్త్ర వ్యాపారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆఫర్‌లు, స్కీములు పెట్టి వినియోగదారులని మోసం చేసినట్లు మా దృష్టికి వస్తే తక్షణమే స్పందించి తగిన శాఖ పరమైన చర్యలు తీసుకునే విధంగా ఉద్యమిస్తామని పేర్కొన్నారు. బంగారం విక్రయదారులు ధరలు పెరుగుతున్న తరుణంలో ఎప్పటి రేటు అప్పుడే నిర్ణయించి వినియోగదారునికి విక్రాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర కోశాధికారి నందగిరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఎన్నికల నిర్వహణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు.కళాశాల అధ్యక్షులుగా జీ.భావన ఎన్నికయ్యారు.ఎన్నికలలో భాగంగా 2025-26 కళాశాల ఎన్నికలు నిర్వహించారు.ఇందులో భాగంగా సాధారణ ఎన్నికల మాదిరిగానే అభ్యర్థులకు గుర్తులు కేటాయించి పౌర శాస్త్ర అధ్యాపకుడు చంద్రమౌళి రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించరు. ప్రిసైడింగ్ ఆఫీసర్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్,పోలింగ్ ఆఫీసర్స్,పోలింగ్ ఏజెంట్లు వంటి అన్ని నియమావలు పాటిస్తూ కళాశాలలో ఎన్నికలు జరిగాయి.కాలేజ్ ప్రెసిడెంట్, హెడ్



బాయ్,హెడ్ గర్ల్ 3 పోస్టులకు ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలు విద్యార్థులలో ప్రజాస్వామ్యం పట్ల గౌరవాన్ని వారి వ్యక్తిగత క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి,విద్యార్థి దశలోనే ఓటు విలువ తెలియజేస్తూ భవిష్యత్తులో వారిని మంచి ఓటర్లుగా తీర్చిదిద్దందుకు ఈ ఎన్నికలు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ పాల్గొని ఎన్నికల నిర్వహణను పరిశీలించారు.ఎన్నికలలో కళాశాల అధ్యక్షులుగా జి.భావన,హెడ్ గర్ల్ ఎన్.అక్షయ,హెడ్ బాయి ఎ.సిద్ధార్థ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ కేదారేశ్వర, వెంకటేశం,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సామల వివేకానంద్, ఆంజనేయులు,చంద్రశేఖర్,కనకయ్య, రాజయ్య, సరోజన,శ్రీనివాస్,శశిధర్,రాజశేఖర్ శ్రీనివాస్, సుజిత,మమత మొదలగు వారు పాల్గొన్నారు.

# రైలు బడిలో ఘనంగా ఎపిజే అబ్దుల్ కలాం జయంతి వేడుక

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని కందికట్కూరు రైలు బడి ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి, ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయులు మనువాడ శంకర్ పాఠశాలకు వితరణ చేసిన డిక్షనరీ, పెన్స్, మండల విద్యాధికారి చేప్యాల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశపు మాజీ రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా, భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరు గావించి మన దేశానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కంటతడిని రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

**సూర్య సిరిసిల్ల టౌన్**



దివంగత మాగంటి గోపినాథ్‌ను గుర్తుచేసుకుంటూ కన్నీరు పెట్టుకున్న మాగంటి సునీతమ్మపై కాంగ్రెస్ మంత్రులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఖండించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ ఒక ఆడబిడ్డ తన భర్తను తలుచుకొని కంటతడి పెడితే రాజకీయం చేయడం సిగ్గుచేటని,మాగంటి సునీతమ్మకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఎంత దిగజారిందో చూపిస్తోంది అన్నారు.మాగంటి గోపినాథ్ ఆశయాల సాధన కోసం ప్రజల మధ్యకు వచ్చిన సునీతమ్మపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అత్యంత దారుణమని, వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టే శ్రీనివాస్,ఎస్.కె.అప్రోచ్,కోడం వెంకటేశం,సిరిమల్లె హరీష్,సంపత్,నరేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయన్న సమాచారం మేరకు స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. విభూతి సాయి అనే వ్యక్తి ఇంటిలో 9 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు సామాజిక భావోద్వేగా పరిస్థితులు, మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి ప్రవీణ్,సిహెచ్ఓ రమేష్, వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణమాస వారోత్సవాలు

**సూర్య, ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో శ్రీ రాజా రాజేశ్వరి ఫంక్షన్ హాల్లో పోషణ మాసం వారోత్సవాలను కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆరోగ్య వంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పోషణ మాసం సిడిపివో ఉమారాణి ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా సీడిపివో ఉమారాణి, ఎంపిడిఓ శశికళలు మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం,అన్న ప్రాసన, అక్షరాభ్యాసం,పోషకాహారం పై,పూర్వ ప్రాథమిక విద్యలపై అవగాహన కల్పించారు.ఆయిల్, షుగర్ లాంటివి తగ్గించాలని,పోషక విలువలు వున్న పాలు,పండ్లు,ఆకు కూరలు, కూరగాయలు, చిరు దాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.తల్లిపాల ప్రాముఖ్యత,వెయ్యి రోజుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాల్నారు. ఈ కార్యక్రమంలో డా. జీవనజ్యోతి, సూపర్ వైజర్లు సూర్య కళ, చంద్రకళ, మండలంలోని అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.



# గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ మెగా పశు వైద్య శిబిరాన్నీ అంతర్గాం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి 6 నెలలకు ఒకసారి జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం కింద ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయబడుతున్నాయని శాసన సభ్యులు తెలిపారు. పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలనీ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి బి.ప్రకాష్ మాట్లాడుతూ 4 నెలల వయస్సు దాటిన పశువులకు గేదెలు, ఎద్దులు, ఆవులు టీకా వేయించాలని, దీని కోసం జగిత్యాల జిల్లాలో 69 టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మన జిల్లాలో ఉన్న 32,534 గోజాతి ఆవులు, ఎద్దులు లేగలు పశువులకు, 85,200 గేదే జాతి బర్రెలకు పశువులకు అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు అన్ని గ్రామాల్లో టీకాలు వేయబడతాయని తెలిపారు. పశు వైద్య పశు సంవర్ధక శాఖసహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ బోనగిరి మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని, పికోర్నా వీరిడి అనే వైరస్ వలన వస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి గురి అయిన పశువులలో మరణాల శాతం తక్కువ ఉన్నప్పటికీ, ఉత్పాదక, పునరుత్పాదక శక్తి తగ్గి పాడి రైతులకు అపార ఆర్థిక నష్టం కలుగుతున్నదని తెలిపారు.డా.నరేష్ రెడ్డి గడ్డం, పశు వైద్య శస్త్ర చికిత్సకులు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి సోకిన పశువులలో 104-106F జ్వరం వొస్తుందని తెలిపారు.వ్యాధి సోకిన పశువుల నోటిలో, గిట్టలలో పుండ్లు ఏర్పడుతాయని తెలిపారు. వ్యాధి తీవ్రత ఎక్కువైనప్పుడు మేత మేయక చనిపోతాయని తెలిపారు. కాబట్టి 4 నెలలు దాటిన పశువులన్నిటికీ టీకాలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పది వైద్య అధికారులు డా.కిరణ్ రెడ్డి,బద్దం రాజేందర్ రెడ్డి, వేణు గోపాల్, LSAలు అలిగేటి రవీందర్, మిర్యాల నాగేందర్ రెడ్డి, వాసం శివ కుమార్, కార్యాలయం సహాయకులు షేక్ అహ్మద్, అనిల్, పోచయ్య, గొపాల మిత్రులు లింగ మూర్తి, కిషన్, నర్సయ్య, MPVAలు మనోజ్, మణికంఠ, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత

## - నిష్పక్షపాతంగా, సేవాభావంతో ప్రజలకు సేవ చేయండి
## - కొత్త డిఎస్పిలను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని" జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ -1 ఫలితాల్లో డిఎస్పి పోస్టులకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభలు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని" పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాతంగా ఉంటూ క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ఎస్పి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

## - ధర్మపురి సిడిపిఓ వాణిశ్రీ

**సూర్య సారంగాపూర్**




కిశోర బాలికలకు పౌష్కరమైన ఆహారం అందించాలని ధర్మపురి సిడిపిఓ ఓ వాణిశ్రీ పేర్కొన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు మీరు తినే ఆహారం మీ పెరుగుదల అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందించి అభినందించారు. దీనితోపాటు ఆహార సమూహాలు విటమిన్లు రక్తహీనత పరిశుభ్రత వంటి అంశాలపై కిశోర బాలికలను గర్భిణీ స్త్రీలకు తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారితో పోషణ మాస ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో చౌడారపు గంగాధర్ మాట్లాడుతూ ఆకుకూరలు,పండ్లు వాటి ఉపయోగాలు,చిరు ధాన్యాల వాడకంపై అవగాహన కల్పించారు.రక్త హీనతను నివారించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. భరోసా కౌన్సిలర్స్ మహిళల సమస్యల మార్గాలను చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కిషోర్, ఏ సిడిపిఓ మౌనిక, సూపర్‌వైజర్ లత,కిశోర,శైలజ,కుసుమ కుమారి, నీలిమ,అంగన్వాడీ టీచర్స్,బాలింతలు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లాకు చెందిన పదిహేను మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2,65,500/- రూపాయలు విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ మండల అధ్యక్షులు గట్టు సతీష్,తేలు రాజు,అల్లాల ఆనంద్ రావు, బార్కం మల్లేశం, పాక్స్ చైర్మెన్ అయిల్నేని సాగర్ రావు,సాగి సత్యం రావు, లౌడ్యా సురేందర్ నాయక్, కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము,వనమాల నిరంజన్, కుడిక్యాల సర్వేశ్వర్, ఆరవెల్లి లక్ష్మణ్, పులి మల్లేశం గౌడ్, గంగిపెల్లి వేణుమాధవ్, పడిగేల గంగారెడ్డి, అత్తినేని నరేష్, చిగుళ్ల భగవాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన పిఆర్టియు టిఎస్ నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ)గా బాధ్యతలు స్వీకరించిన కన్నం హరిణిని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద రావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డిలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రెండు లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి

## - అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బెరిగేడి నర్సయ్య నరాల సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా నర్సయ్య ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల ఎల్వోసీని బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.కృషి చేసిన ఎమ్మెల్యేకి నర్సయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



మండల కేంద్రం సెర్ప్-శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు విఓఏలు,బుక్ కిపార్స్, కమిటీ సభ్యులకు బుధవారం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసిల్దార్ కిరణ్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మౌలిక వసతుల ఏర్పాటు, ధాన్యంలో నాణ్యత ప్రమాణాలా గురించి తదిత అంశాల గురించి సూచించారు ఈ కార్యక్రమంలో తహసీల్ధర్ కిరణ్,మండల వ్యవసాయ అధికారి జ్యోతి,మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, ఎపియం మల్లేశం,సీసీలు శ్రీనివాస్,విరాకుమార్, కమలకుమారి,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంని అన్ని గ్రామాల్లో నేటి నుండి వచ్చే నెల 13 వ తేదీ వరకు పశువులలకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డా. శైలజ తెలిపారు. ఫకీర్ కొండాపూర్ గ్రామంలో గాలికుంటూ టీకాల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఆరు మసాలాకొకసారి రైతులు విధిగా టీకాలు వేంచుకోవాలని, గాలికుంటూ వ్యాధి ద్వారా వచ్చే నష్టాలను రైతులకు సూచించరు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది జమున, రవితేజ, ప్రేమ్ గ్రామస్తులు దేవయ్య, శివ, వెంకట్, సాయన్న, వెంకట స్వామి పాల్గొన్నారు.

### రామగుండం నగరంలో

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌తో కలిసి పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

## - నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. పట్టణ శివారు గోదావరి నది సమీపంలోని సమ్మక్క-సారలమ్మ జాతర గద్దెల అభివృద్ధి పనులు, గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు, రామగుండం మసీదు టర్నింగ్, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీహర్ష మీడియాతో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ గద్దల అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సింగరేణి, ఆర్ఎఫ్ సిఎల్, ఎన్టీపీసీ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జంక్షన్ అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. మసీదు టర్నింగ్ పాయింట్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ముందుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.28 కోట్ల 8 లక్షల డీ.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా నగరంలో 181 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా చేపట్టి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్టీపీసీ సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ.8.55 కోట్లతో 31 అభివృద్ధి పనులు మంజూరు చేసామని, వీటిలో చాలావరకు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులు ఆటంకం లేనందున ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

# అంగన్వాడి సెంటర్లకు కొత్త భవనాల కోసం కృషి

## - ఎమ్మెల్యే విజయ రమణ రావు

**సూర్య ఎలిగేడు**



తల్లి తండ్రులతో సమానంగా అంగన్వాడీ టీచర్స్ అంకిత భావంతో పని చేస్తూ పరదర్శకంగా పని చేయడం అభినందనియమని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు అన్నారు. బుధవారం మండలంలోని శివపల్లి గ్రామంలోని స్వగృహంలో 7 మండలాలకు చెందిన 305 మంది అంగన్వాడీ టీచర్స్, ఆయా లకు నూతన డ్రెస్ కోడ్ వస్త్రాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. చాలా గ్రామాల్లో అంగన్వాడి భవనాల సమస్యలు ఉన్నాయని, సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఇంట్లో తల్లి తండ్రులతో సమానంగా అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పిల్లల పట్ల అంకితభావంతో అత్యున్నత మైన సేవలు అందిస్తున్నారని కోనియాడారు.ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నర్సరీ విద్యను అందిస్తూనే మరోవైపు మంచి పోషకాలతో కూడిన పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. పిల్లల వివరాలు ఆన్లైన్లో నమోదు చేస్తూ పూర్తి పారదర్శకంగా అంగన్వాడి సేవలను ప్రభుత్వం అందిస్తున్న విషయం విధితమే నని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త డ్రెస్ కోడ్ వస్త్రాలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సంపద కుమరి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, 7 మండలాల అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

## - కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోప గోని సారయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని మొట్లపల్లి, కిష్టంపేట్, చిన్నరాతుపల్లి గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను ఎంపీడీవో అల్లం పూర్ణచందర్ రావుతో కలిసి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒక్క నిరుపేదకు కూడా సొంత ఇంటి కల నెరవేరలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి వారి కలలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

**సూర్య ముత్తారం**



సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ముత్తారం మండల ట్రాన్స్కో అధికారులు, ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్‌రావు. ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో రూ. మూడు కోట్ల ముప్పై లక్షలతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ట్రాన్స్కో అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును ముత్తారం మండలంలోని పారుపల్లి, ఓడేడు శాత్రాజ్ పల్లి గ్రామాలకు నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా అందించేందుకు మాజీ జెడ్పిటిసి నాగిని జగన్ మోహన్ రావు రైతుల పక్షాన సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరడంతో మంత్రి శ్రీధర్ బాబు మూడు కోట్ల ముప్పై లక్షలతో సబ్ స్టేషన్ మంజూరు చేశారు. దీంతో ట్రాన్స్కో మండల ఏఈ ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. దీంతో రైతులు త్వరలోనే మా గ్రామాలకు విద్యుత్ అంతరాయం లేకుండా సబ్ స్టేషన్ నిర్మాణ జరుగుతుందని ఆనందం వ్యక్తం చేసి మంత్రి శ్రీధర్ బాబుకు సబ్ స్టేషన్ మంజూరు కోసం కృషి చేసిన మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బస్ షెల్టర్‌లో చెత్త, చెదారం తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సెంటినరీ కాలనీ నుంచి 8వ కాలనీకి వెళ్లే రహదారిలో కారిడార్ రోడ్డుపై శ్రీలంక క్వార్టర్‌లకు వెళ్లే రహదారిలో సింగరేణి నిర్మించిన బస్ షెల్టర్ లోని చెత్త, చెదారంను బుధవారం సింగరేణి సివిక్ సిబ్బంది తొలగించారు. ఈ నెల 14వ తేదీన చెత్త చెదారంతో నిండిన బస్ షెల్టర్ అనే కథనానికి అధికారులు స్పందించారు.ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాలతో సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ సూచనతో సూపర్వైజర్‌లు ఎండి.యాకుబ్ పాషా, బెల్లం శ్రీనివాస్‌లు సివిల్ సిబ్బంది చేత బస్ షెల్టర్‌లో పేరుకు పోయిన చెత్త, చెదారంను తొలగించారు.

# దేవుని పల్లె జాతరలో దుకాణాలకు వేలం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని దేవుని పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరలో దుకాణాల కోసం వేలం పూర్తి అయినట్లు దేవాదాయ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ ఈవో శంకర్‌లు తెలిపారు. ఈ వేలంలో టెంకాయలు అమ్మకం కోసం ఒక లక్ష 75వేలు, లడ్డూ పులిహోర ప్రసాదాలు అమ్మకం 4 లక్షల 25 వేలు,పుట్నాలు ప్యాలాలు అమ్మకం కోసం ఆదాయం వచ్చిందని ఈవో తెలిపారు.

# పశు వైద్యా శిబిరాన్ని వినియోగించుకొండి

**సూర్య ఎలిగేడు**

రైతులు ఉచిత పశు వైద్యా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి ఝాన్సీ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముప్పిరి తోటలో పశు వైద్యశిబిరం ఏర్పాటు చేసి 132 ఆవులు,బర్రెలకు ఉచితంగా గాలీ కుంటూ నివారణ టీకాలు వేశారు. కాగా ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు ఉచితంగా గాలీ కుంటూ నివారణ టీకాలు 11 గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.గోపాల మిత్ర సమ్మయ్య, సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి-కూనారం సర్వీసు రోడ్డును బాగుచేయండి

## - గట్టయ్య, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి-కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జీ సర్వీసు రోడ్డును పునరుద్ధరించాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి గట్టయ్య పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వీడియో విడుదల చేశారు.ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ నాలుగేళ్ళుగా కూనారం రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, బ్రిడ్జీ పక్కనుండి వెళ్ళే సర్వీసురోడ్డును పునరుద్ధరించడం మాత్రం ప్రజాప్రతినిధులు, అధికారగణం మరిచిపోయారని అన్నారు. సర్వీసురోడ్డు చెడిపోవడం వల్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే ట్రాక్ మద్యలో సైతం రోడ్డులేక వాహనాలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వేలాదివాహనాల రాకపోకవల వల్ల దుమ్ము, ధూళి లేచి వాహనదారులతో పాటు చుట్టుపక్కల ప్రజలు సైతం అవస్థలు పడుతున్నాయని వివరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించనట్లయితే నిరవధిక నిరాహార దీక్ష చేపడుతానని గట్టయ్య హెచ్చరించారు.

# 32 మంది ఓవర్ మెన్‌లకు అండర్ మేనేజర్‌లుగా పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో 32 మంది ఓవర్ మెన్ లకు అండర్ మేనేజర్ లుగా పదోన్నతి కలిపించారు. గతంలో అంతర్గతంగా ఓవర్ మెన్లకు అండర్ మేనేజర్ లుగా యాజమాన్యం పరీక్షలు నిర్వహించారు. గతంలోనే పోస్టింగులు ఇవ్వాల్సి ఉండగా స్థానిక పంచాయతీ ఎన్నికల కోడ్ పేరుతో పోస్టింగ్‌లు నిలిపివేశారు. తిరిగి ప్రస్తుతం పోస్టింగులు ఇచ్చారు.



# నేరస్తులకు శిక్ష పడేలా, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

- విజిబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ, ప్రజల్లో విశ్వాసం
- చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**సూర్య-గోదావరిఖని:** పోలీసులు స్టేషన్ లలో నమోదయ్యే కేసులకు సంబంధించి నేరస్తులకు శిక్ష పడేలా, బాధితులకు న్యాయం జరిగేలా ఒక సమర్ధవంతమైన విచారణ చేపట్టి కోర్టుకు సంబంధిత నివేదికను అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్ట్, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించిన అంశాలు, ప్రస్తుత కేసుల స్థితిగతుల పై సీపీ ఆరా తీశారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్ నేరాలు, ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తు సమయంలో ఖచ్చితమైన ఆధారాల సేకరణ, సాక్షులు, బాధితుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అవసరమని, సమగ్ర మూల కారణ విశ్లేషణ, ఏం జరిగిందో, ఎందుకు జరిగిందో గుర్తించడానికి స్పష్టమైన నివేదికలు ఉంటాయని, కీలకమైన అంశాలలో వివరణాత్మక దర్యాప్తు ప్రణాళిక, నైపుణ్యం కలిగిన పరిశోధకులు, ఆబ్జెక్టివ్ డేటా విశ్లేషణ, పునరావృతం కాకుండా నిరోధించడానికి, భవిష్యత్తు ఫలితాలను మెరుగుపరచడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థ అందుబాటులో ఉంది అని చెప్పారు. గతంలో నమోదైన పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసుల్లో బాధితులకు కంపన్సేషన్ త్వరగా అందేలా చూసి కన్వెక్షన్ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, మహిళలు, బాలికలు, మైనర్ బాలుర మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలి, మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధగంట సమయం ప్రధాన చౌరస్తా, గ్రామాల వారిగా రోడ్ పై విజిబుల్ గా పోలీసు అధికారి కనిపించాలని చెప్పారు. దీని ద్వారా నేరాలను అరికట్టడమే కాకుండా, ప్రజల్లో విశ్వాసాన్ని పెంచడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత రహదారి ప్రమాదాల్లో చనిపోవడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇంకా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, డ్రగ్స్, గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకునేది లేదని, అట్టి వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కష్టపడి పని చేస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీస్ సేవలు అందించే వారికి మంచి గుర్తింపు ఉంటుంది అని సీపీ చెప్పారు. ఇంకా ఈ నేర సమీక్ష సమావేశంలో పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్.శ్రీనివాస్, వివిధ విభాగాల ఏసీపీ లు రంగారెడ్డి, నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ తో పాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్ మల్లాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన విశ్రాంత పరిశుద్ధ కార్మికుడు, బీద కుటుంబానికి చెందిన కండె వెంకటనర్సయ్యని పరామర్శించారు. ఇటీవల ఆయన మాతృమూర్తి కండె ఎల్లవ్వ మరణించిన నేపథ్యంలో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంలో బోనాల మోహన్ కుటుంబ సభ్యులను ఓదార్చి, ఎల్లవ్వ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా తమ్మనవేని అంజన్న నియమితులైన సందర్భంగా ఆయన మిత్రుడు చల్ల మహేందర్ ఘనంగా సన్మానించారు. సామాజిక సేవనే పరమావధిగా తీసుకుని, అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న అంజన్న, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు స్వీకరించడంతో అభిమానులలో ఆనందం నెలకొంది. ఈ సందర్భంగా చల్ల మహేందర్ మాట్లాడుతూ "తమ్మనవేని అంజన్న నాయకత్వంలో ఫ్యాన్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి" అని ఆకాంక్షించారు.

## విద్యార్థి భవిష్యత్తు ప్రశ్నార్థకం?

- అందరినీ కోల్పోయి అనాధగా మారిన వైనం

**సూర్య కరీంనగర్**



విధి ఆడిన వింత నాటకంలో తన వారందరినీ ఒక్కొక్కరిగా కోల్పోతూ ఒంటరైన విద్యార్థి జీవిత గాథ హృదయాన్ని ద్రవించి వేస్తుంది. చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. తండ్రి దీకొండ అశోక్ గత ఆదివారం రోజున హార్ట్ ఎటాక్‌తో మరణించాడు. మూడు సంవత్సరాల క్రితం తల్లి ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో మరణించింది. అప్పటినుండి అన్ని తానై పెంచిన తండ్రి మరణించడంతో అనాధగా మారాడు. అంతకు ముందే తాత, సంవత్సరం క్రితం నానమ్మ మూత్ర పిండాల వ్యాధితో మరణించింది. నాకు దిక్కెవరు అంటూ పిల్లాడు ఏడుస్తుంటే అక్కడి స్థానికులను సైతం కంటతడి పెట్టించింది. కుటుంబ సభ్యులను కోల్పోవడంతో విద్యార్థి జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఎవరైనా దాతలు కానీ, ప్రభుత్వం కానీ, స్వచ్ఛంద సేవ సంస్థలు కానీ ఒంటరైన విద్యార్థిని ఆదుకొని భవిష్యత్తుకు అండగా నిలవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సి.పి.ఆర్. పై అవగాహన

**సూర్య కరీంనగర్**



సి.పి.ఆర్.పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డా. ప్రణవ్ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కరీంనగర్ యందు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ స్వరూప, డా.ఆర్.మొగిలి, డా.యం.వి.లక్ష్మణ్ రావు, డా.ఈ. స్రవంతి, మీద ఆ విద్యార్థినులకు సి.పి.ఆర్. పై అవగాహన కల్పించారు. ఏదైనా సందర్భంలో ఎవరైన కార్డియాక్ అరెస్టుకు గురై అకస్మాత్తుగా పడిపోతే సకాలంలో సి.పి.ఆర్. చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేశారు. సి.పి.ఆర్. చేసే విధానంను విద్యార్థినులకు తెలియజేస్తూ, వారి చేత ప్రత్యక్షంగా చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి సి.పి.ఆర్. ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పోచయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఖోఖో పోటీల్లో సత్తా చాటిన తిమ్మాపూర్ మండల బాలికల జట్టు

**సూర్య తిమ్మాపూర్**



కొత్తపల్లి తేజ డిఫెన్స్ అకాడమీలో జరిగినటువంటి 16 మండలాల కరీంనగర్ జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో తిమ్మాపూర్ బాలికల జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఇటి కార్యక్రమంలో మండల ఎస్జీఎల్ సెక్రటరీ పిడి బన్సీలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పిడిలు శ్రీనివాసరావు శ్రీలక్ష్మి వసంత సుజాత పలువురు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంబాల ఏర్పాటు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగర నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, టిఎస్ఎన్‌పిడిసిఎల్ మున్సిపల్ సిబ్బంది సహకారంతో రహదారులపై సంవత్సరాలుగా ఉపయోగం లేని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించే పనిని చేపట్టింది అని కరీంనగర్ సర్కిల్ SE మేక రమేష్ బాబు అన్నారు. జూలై నెలలో 72 స్తంభాలను హౌసింగ్ బోర్డు కాలనీలోని సబ్ స్టేషన్కు తరలించారని తెలిపినాడు..ఈ రోజు 25 స్తంభాలను తరలించారు. ఈ ప్రక్రియ అన్ని పోల్స్ పూర్తి అయ్యేవరకు ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రశంసిస్తూ, టిఎస్ఎన్‌పిడిసిఎల్ మున్సిపల్ సిబ్బంది చూపిన చొరవను అభినందించారు. చాలా ఏళ్లుగా రహదారులపై అడ్డుగా ఉన్న స్తంభాల తొలగింపుతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, అధికారులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతించారు. ఈ తొలగింపు కార్యక్రమంలో డిఇ జంపాల రాజం, ఎ డి ఇ టౌన్ 1 పంజాల శ్రీనివాస్ గౌడ్, టౌన్ 3 ఎ ఇ వెంకటరమణయ్య, లైన్మెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య మల్లాపూర్**



గర్భిణులు, బాలింతలు క్రమంతప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని పోషకాహారంతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణి పాల్గొన్నారు.

## వాల్ పెయింటింగ్ పోటీలు

**సూర్య కరీంనగర్**




నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియపరిచే విధంగా వాల్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ కార్యాలయ కాంపౌండ్ గోడపై విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే సమస్యలను తమ పెయింటింగ్ ద్వారా వివరించారు. వివిధ కళాశాలలకు చెందిన 17 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, NMBA కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, మర్రి రాజేందర్, జూనియర్ కాలేజీల సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పోటీలను పర్యవేక్షించారు.



# కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

**- ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య - మానకొండూర్**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ పేరిట కోతలు విధించకుండా కొనుగోళ్లు చేపడతామని మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండలంలోని దేవంపల్లి, కెళ్ళేడు, రంగపేట, పచ్చునూర్ గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యాలలో ఏర్పాటుచేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ,తరుగు పేరిట ఎలాంటి కోతలు ఉండవన్నారు.ఈ విషయంలో



రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ఏ గ్రేడ్ రూ 2389/-బీ గ్రేడ్, రూ 2369/- పొందాలని సూచించారు. దళారుల బారినపడకుండా ఉండేందుకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతాంగానికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే ఆ దిశగా ప్రభుత్వం పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతుల బాగు కోసం పాటుపడుతున్నదని ఆయన చెప్పారు. సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజేశ్వరి విజయ్ కుమార్, పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి,మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,గుడాల మహేందర్ గౌడ్, సీసీలు జ్యోతి,మురళి,గ్రామాఖ్య సంఘాల అధ్యక్షులు, వి.ఓ.ఎ.లు సంఘ మహిళలు, సింగిల్ విండో డైరెక్టర్లు మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత

**సూర్య కరీంనగర్**

విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, వివిధ రంగాలలో ఘనవిజయాలు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అత్యుత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో 1991 నుండి విద్యార్థులకు విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా వారిని ఉత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రంగాలలో నిపుణులైన ఉపాధ్యాయులచే శిక్షణ



ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీ పరీక్షలలో విజేతలుగా నిలుపుతున్నామని వారు హర్షం వ్యక్తం చేశారు.అవార్డు అబ్దుల్ కలాంకి అంకితమిస్తున్నానని, విద్యా సంస్థల అభివృద్ధికై అహర్నిశలు చేయూతనిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.వారం రోజుల వ్యవధిలోని మరో ప్రతిష్ఠాత్మక అవార్డు రావడం పట్ల ఉమ్మడి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెలువడుతున్నాయని చెప్పారు. ఈ అవార్డు బాధ్యత పెంచినదని చెప్పారు.నరేందర్ రెడ్డి కృషికి మరో అవార్డు రావడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు.చాలా ప్రతిష్ఠాత్మక అవార్డు పట్ల రాజకీయ ప్రముఖులు, తల్లిదండ్రులు,విద్యాసంస్థల యజమాన్యాలు,విద్యార్థి సంఘాలు,సాంస్కృతిక సంఘాలు,యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో మరిన్ని చారిత్రాత్మక అవార్డులను గెలుచుకొని తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప దీక్సూచిగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని పర కాల క్రాస్ రోడ్డు వద్ద బుధవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. పరకాల క్రాస్ రోడ్ వద్ద వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ ను ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిల్ పైన ఉన్న హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి బండారి కొము రయ్య తీవ్రంగా గాయపడ్డాడు. కాగా గాయపడ్డ అతడిని 108 వాహనంలో హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు నాశనం

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**

నేటి సమాజంలో యువత మాదక ద్రవ్యాల తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రజలకు మాదక ద్రవ్యాలపై



అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మెప్మా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేసి ప్రదర్శించారు ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని ఆయన అన్నారు. ఈ చెడు ప్రభావాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలని, మనం మాదకద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు. మాదకద్రవ్య వ్యసనం, వ్యక్తి, కుటుంబం సమాజంలోని అన్ని వర్గాలపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారిందని ఆయన అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. ఎం.సి. మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## రహదారులపై పంటలు ఆరబెట్టవద్దు

**- ప్రమాదాలను అరికట్టండి**

**సూర్య, శంకరపట్నం**

కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకరపట్నం మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులు వరి పంటను రహదారులపై ఆరబెట్టడం గమనించబడిందని ఎస్ఐ శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాన్ని గౌర



విస్తూ వారు దేశానికి అన్నదాతలని గుర్తు చేస్తూ రహదారులపై ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనదారులు జారిపడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఇందులో రైతు కుటుంబ సభ్యులే బాధితులవుతున్నారని తెలిపారు. రహదారులు ప్రజా వినియోగం కోసం ఉద్దేశించినవని, ఇలా చేయడం భారతీయ న్యాయ సంహిత ప్రకారం శిక్షార్హమని ఆయన తెలిపారు. రైతులు తమ పంటలను గ్రామాల్లోని ఖాళీ స్థలాల్లో ఆరబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత మనందరి బాధ్యత అని, రహదారులను ప్రమాదరహితంగా ఉంచడానికి సహకరించండని ఎస్ఐ శేఖర్ కోరారు.

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని వల్లంపహాడ్ గ్రామానికి చెందిన సంకూరి శ్రవణ్ తన ట్రాక్టర్-ట్రైలర్ ద్వారా మానేరు వరివాహక ప్రాంతంలోని వల్లంపహాడ్ వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.పోలీసులు హరిహర ఫంక్షన్ హాల్ వద్ద వాహనాన్ని ఆపి స్వాధీనం చేసుకున్నారు. నిందితు



డిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, గతంలో పట్టుబడి మళ్లీ అక్రమ రవాణా చేసే వారిపై వాహనాలు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడంతోపాటు పీడీ యాక్ట్ కూడా అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్**




కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో "భారతరత్న" డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి, ప్రపంచ విద్యార్థుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "డా. కలాం యువతకు స్ఫూర్తి ప్రదాత. ఆయన చూపిన మార్గంలో నడిస్తే ప్రతి విద్యార్థి విజేతగానే నిలుస్తాడు" అన్నారు.కలాం జీవిత స్ఫూర్తి ఆధారంగా విద్యార్థులు నాటికలు, ప్రసంగాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎల్ఎండి కాలనీ విద్యార్థిని ఎంపిక

**సూర్య తిమ్మాపూర్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీలో పదవ తరగతి చదువుతున్న లంక నిర్వి ఘ్న ఉమ్మడి జిల్లా కబడ్డీ పాటలు అత్యున్నత ప్రతిఫలం కనబరిచినందున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఇందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, పీడీలను అభినందించి సత్కరించారు.

## సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ అప్పగింత

**సూర్య కరీంనగర్**

పురుమల్ల రాజేష్ అనే వ్యక్తి తన ఫోనును బొమ్మ కల్‌లో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫోన్ సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కర్నూల్‌లో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది. బుధవారం నాడు రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి



అట్టి ఫోన్ను సంబంధిత యజమాని అయిన రాజేష్‌కు అప్పగించారు. ఇట్టి ఫోనును రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ నిరంజన్ రెడ్డి అభినందించారు.


## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**పెద్దపల్లి**

◆ రామగుండం ◆ పెద్దపల్లి టౌన్ ◆ కమాన్ పూర్

◆ పాలకుర్తి ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్

**కరీంనగర్**

◆ కరీంనగర్ రూరల్ ◆ కొత్తపల్లి ◆ సైదాపూర్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# సానుభూతితో కాదు... పట్టుదల, ప్రతిభతో విజయం సాధించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య, కరీంనగర్



బాలికలు సానుభూతితో కాకుండా పట్టుదలతో చదివి ప్రతిభ, నైపుణ్యంతో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని అన్నారు. బాలికలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ధైర్యంగా ముందడుగు వేయాలని తెలిపారు. అమ్మాయిలు అనే సానుభూతి పొందరాదని, మగవారితో సమానంగా వివిధ పోటీల్లో నెగ్గాలని సూచించారు. ఏది సాధించాలన్నా విద్యతో ముడిపడి ఉందని, అందువల్ల కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు. బాలికల అందం వారి నైపుణ్యం, తెలివితేటలు, ధైర్య సాహసాల్లో ఉంటుందని తెలిపారు. అందువల్లే వినూత్నంగా బాలిక దినోత్సవం సందర్భంగా "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించామని, ఈ పోటీలకు నైపుణ్యం, తెలివితేటలు ప్రామాణికంగా తీసుకున్నామని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నిరంతరం పర్యవేక్షించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమేనని అన్నారు. చదువుతో బాలికలు తమ జీవితాన్ని నచ్చిన విధంగా మార్చుకోవచ్చని తెలిపారు. విద్య ద్వారా మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తూ ఆర్థిక సాధికారత సాధించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన బాలికలకు "మిస్ కరీంనగర్" పోటీలు నిర్వహించారు. పాల్గొన్న వారిలో రన్నర్, విన్నర్ ను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు పంపిణీ చేశారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వయంగా ఆలపించిన "ఓ చిన్ని పిచ్చుక.. చిన్నారి పిచ్చుక" వీడియో పాటను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సి డబ్ల్యు సి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మల్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**- విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

సూర్య, మల్యాల



పోలీస్ స్టేషన్లో పెండింగ్ ఉన్న కేసులు అన్ని పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు బుధవారం మల్యాల పోలీస్ స్టేషన్ లో ఆకస్మికగా తనిఖీలు చేసారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిస్టర్ రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పని తీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి సూచించారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేట ట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచా లన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ నరేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరి

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ -జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగులు, సిబ్బందికి సదస్సు**

సూర్య, రాజన్న సిరిసిల్ల




సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా, ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయిన పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని, సీపీఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నారు. కార్డియాక్ అరెస్టు అయిన వారి వివరాలు 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని తెలిపారు. పలువురు ఉద్యోగులతో సీపీఆర్ విధానాన్ని తెలుసుకున్నారు. పలువురు ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేశారు. సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు. అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం...

**- దారి మళ్లుతున్న సిఎంఆర్ఎఫ్ చెక్కులు**

సూర్య, శంకరపట్నం



శంకరపట్నం మండలం కరీంపేట గ్రామ పేదలకు సాయమందించే సిఎంఆర్ఎఫ్ నిధులు మానకొండూర్ నియోజకవర్గంలో అధికారుల నిర్లక్ష్యంతో దుర్వినియోగమవుతున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో ఎమ్మెల్యే అనుచరులు చెక్కులను అక్రమంగా దారి మళ్లిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో అర్హులను లక్ష్యంగా చేసుకుని చెక్కులను దుర్వినియోగం చేశా రని తెలుస్తోంది. గత రెండేళ్లుగా అర్హులకు చెక్కులు అందకపోవడంతో స్థానికంగా చర్చ జరుగుతోంది. ఒక యువ నాయకుడు చెక్కులను తన అనుచరుల ఖాతాల్లో జమ చేసి, విషయం బయటపడగానే గుట్టు చప్పుడు కాకుండా బాధితులకు మొత్తం చెల్లించాడు. ఇంత జరిగిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోకపోవడంతో సొంత పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే వద్ద కీలక పాత్రలో ఉన్న ఓ వ్యక్తి, అధికారుల సహకారంతో దరఖాస్తుదారులను గుర్తించి చెక్కులను దారి మళ్లిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. చెక్కుల లిస్టును పరిశీలించి అనుకూల – వ్యతిరేక వర్గాలను వేరుచేసి ఇంటి పేరు మొదటి అక్షరం సరిపోలితే కమీషన్ ఇచ్చి మిగతా మొత్తాన్ని కాజేస్తున్నారని సమాచారం. ప్రత్యర్థి పార్టీల నుంచి వ్యక్తులను అనుకూలంగా మార్చుకుని నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు తెలుస్తో%శీ%ది. అధికారులు, ఎమ్మెల్యే అనుచరుడి ప్రభావం వల్ల చర్యలకు వెనుకాడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. సొంత పార్టీ నేతలు అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం పేదలకు న్యాయం జరగాలని స్థానికులు కోరుతున్నారు.

# పాడిపరిశ్రమపై ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

సూర్య, తిమ్మాపూర్

రైతులకు వ్యవసాయంతోపాటు అదనపు ఆదాయం సమకూర్చే పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఆదాయ మార్గమైన పాడిపరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చినట్టుగానే పాడిపరిశ్రమకు కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పశువులు ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. అందుకే పశువులకు మంచి మేతతోపాటు దాణా అందించాలన్నారు. ముఖ్యంగా అనారోగ్యాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు సోకినప్పుడు వెంటనే పశువైద్య కేంద్రాలకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలన్నారు. ఈ వారోత్సవాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు,.పశువైద్యాధికారులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పార్టీ నాయకులు కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, బుధారపు శ్రీనివాస్, చిరంజీవి,వరాల అనిల్, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యం కల్పించకపోతే ఆర్టీసీ ఆఫీసు ముట్టడి

**- నేటికీ డెడ్ లైన్ పెట్టిన బిజెపి - రేపు ఆర్టీసీ ఆఫీస్ ముట్టడి**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**

**సూర్య రామడుగు**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెగడపెల్లి నుండి గోపాలరావుపెట్ మీదుగా మోతె గోలిరామయ్యపల్లి కొక్కెరకుంట నుండి కరీంనగర్కు వెళ్లే బస్సు ఎందుకు రావట్లేదో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు..విద్యార్థులు, రైతులు ఇతర ప్రాంతలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని అయిన కానీ స్థానిక ఎమ్మెల్యే సత్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.జిల్లా ఆర్టిసి యంత్రాంగం కూడా బస్సు రాక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బంది పై అనేక సార్లు విన్నవించినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు.వెంటనే ప్రజల ఇబ్బందులు అర్థం చేసుకొని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో శుక్రవారం ఆయా గ్రామాల ప్రజలతో కలిసి ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆఫీస్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,ఉప్పు శ్రీనివాస్ పటేల్,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు దూరుశెట్టి రమేష్,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిలు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,చేనేత సెల్ కన్వీనర్ రమేష్,సీనియర్ నాయకులు కలిగేటి ఎల్లయ్య,షేవెళ్ళ అక్షయ్, బూత్ అధ్యక్షులు ఉత్తేమ్ కనుకరాజు,రాగం కునుకయ్య, అంబటి శ్రీనివాస్, ఉప్పు తిరుపతి, నాగి లచ్చయ, ఆకరపు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు యూనివర్సిటీ సాహితీ పురస్కారానికి ఎంపికైన పుల్లాచారి

**సూర్య, హుజురాబాద్**



సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 సంవత్సరానికి గాను సాహిత్య విభాగంలో ప్రకటించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత రావుల పుల్లాచారి సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య విభాగంలో పద్య గేయ నాటక కథానిక పుస్తక కథానిక తదితర అంశాలలో ఉత్తమ రచనలకు అవార్డులు అందజేస్తారు. ఈ నేపథ్యంలో 2023 సంవత్సరానికి గాను నాటక ప్రక్రియలో రావుల పుల్లాచారి రచించిన రచ్చబండ కు సాహితీ పురస్కారాలు లభించింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత రావుల పుల్లాచారి ఇప్పటి వరకు వివిధ పత్రికల్లో 50 కి పైగా కథలు రచించగా, 20 నాటికలు, రెండు నాటకాలు రచించారు. నాలోక వ్యాస సంపుటి, వాళ్లు కవితా సంపుటి, బెత్తెడు జాగా కథ సంపుటి ఇప్పటి వరకు ఆయన పుస్తకాలు ప్రచురించబడ్డాయి. 2019లో తెలంగాణ ప్రభుత్వం చేత నగదు పురస్కారము, కరీంనగర్ తుమ్మల కళాక్షేత్రం మెమెంటో, దర్శకరత్న దాసరి నారాయణ రావు జన్మదినం సందర్భంగా రచ్చబండ నాటికకు రచయితగా సన్మానం, స్ఫూర్తి పురస్కారం, 2018లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారిచే ఉత్తమ కథా రచయితగా కీర్తి పురస్కారాలు ఆయనకు లభించాయి. పుల్లాచారికి సాహితీ పురస్కారం లభించడం పట్ల రచయిత, జర్నలిస్టు అవునూరి సమ్మయ్య, పలువురు సాహిత్య అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ అండ్ పిసి సిబ్బంది సేవలు గణనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మందమర్రి డివిజన్ లో పనిచేసే ఎస్ అండ్ పిసి సిబ్బంది సేవలు గణనీయమని జీఎం నలజాల రాధాకృష్ణ అన్నారు. ఈ నెల 14వ తేదీన రాత్రి కే.కే ఓసి స్టోర్ దగ్గర దొంగతనానికి ముగ్గురు దొంగలు ప్రయత్నించగా ఎంటిఎఫ్ సెక్యూరిటీ గార్డ్ పి.సదానందం ఫోన్ చేసి సంబంధిత అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించిన ఏంటీఎఫ్ టీం అక్కడికి వెళ్లి స్టోర్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో వెతకగా యార్డ్ లోపల దొంగతనానికి వచ్చిన ఇద్దరు దొంగలను పట్టుకున్నారు. ఒక దొంగ పారిపోయారు. తదనంతరం దొంగలను ఎస్ %డ%పిసి కంట్రోల్ రూమ్ లో ఉంచారు. దొంగతనానికి వచ్చిన దొంగలిద్దరిని మందమర్రి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్%డ%పిసి సిబ్బంది, ఎం.టి.ఎఫ్ సిబ్బందిని ఏరియా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ అభినందించారు.



## మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో మనం మారాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

మారుతున్న సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మనము మార్పు చెందాలని, ఆ మార్పును తరగతి గదిలో అమలు చేయాలని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల రిజిస్టర్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి తాము సిద్ధమని అన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల సమాజం పై పడుతున్న ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు స్వయంగా ముందడుగు వేసి, మూడు రోజుల శిక్షణలో ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లకు బదులుగా స్టీల్ గ్లాస్ లు, స్టీల్ ప్లేట్ తీసుకుని టీ త్రాగడం, భోజనం చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. "పిల్లలకి పాఠశాలల్లో పర్యావరణం పై అవగాహన కల్పించాలంటే, ముందుగా మనమే అలవాట్లలో మార్పు తీసుకురావాలి" అని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి, కుమ్మరికుంట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ తో ప్రాణ రక్షణ

**- డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**

వివిధ కారణాల వల్ల ఎవరైనా అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు సిపిఆర్ ప్రక్రియ ద్వారా వారి ప్రాణాన్ని కాపాడవచ్చుని, సిపిఆర్ తో ప్రాణ రక్షణ కలుగుతుందని హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సిపిఆర్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఆర్ ప్రక్రియ ఎమర్జెన్సీ టైంలో ప్రాణాన్ని కాపాడే ఒక అద్భుత ప్రక్రియ అని అన్నారు. ఈ మధ్య కాలంలో వివిధ కారణాల వల్ల ప్రతి ఒక్కరికి గుండె సమస్యలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు బిపి, షుగర్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, చెల్పూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు సైతం సిపిఆర్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షకులు డాక్టర్ వరుణ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ మధుకర్, ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్ గౌడ్, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.





## SGFI జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలలో తిమ్మాపూర్, కరీంనగర్ రూరల్ జట్ల విజయం

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా తేజస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన 69వ SGFIఆధ్వర్యంలోని జిల్లా స్థాయి ఖో-ఖో పోటీల్లో అండర్-14 విభాగంలో బాలికల కేటగిరీలో తిమ్మాపూర్ మండలం జట్టు మొదటి స్థానం, గంగాధర మండలం జట్టు రెండవ స్థానం సాధించాయి. బాలుర విభాగంలో కరీంనగర్ రూరల్ జట్టు మొదటి స్థానం, కొత్తపల్లి జట్టు రెండవ స్థానం గెలుచుకు న్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా SGFI ప్రధాన కార్యదర్శి బి. వేణుగోపాల్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, అంతటి శంకరయ్య, రాష్ట్ర ఖో-ఖో సంఘ రెఫరీ బోర్డు కన్వీనర్ వంగపల్లి సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.విజేత జట్లకు తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ చి. సతీష్ రావు, జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన ఆటగాళ్లకు క్రీడా దుస్తులు, పారితోషికాలుఅందజేశారు.

## విద్యార్థులకు నైపుణ్యానికి తోడ్పడే పుస్తకాల పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేషనల్ నిమ్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు నైపుణ్యం కలిగేలా తోడ్పడేందుకు పుస్తకాలను తుంగుర్ గ్రామ యువకుడు జగిత్యాల బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూర వినోద్ పంపిణి చేసినారు. మండల విద్యాధికారి నాగభూషణం ,మండల నాయకులు,ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థులు

**సూర్య,రాయికల్**



మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు.కాగా విద్యార్థినిలు పోత రాజు అద్విత,పంచతి మధుప్రియ లను గ్రీనువుడ్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థాయి కరీంనగర్ అండర్ 14 కబడ్డీ గర్ల్స్ విభాగం పెద్దపల్లిలో పోటీలు జరిగాయి అందులో జగిత్యాల జిల్లా మొదటి స్థానంలో నిలిచిందనీ,దీనిలో అత్యధిక ప్రతిభ కనబరిచిన అద్విత, మధుప్రియలు సంగారెడ్డి పటాన్చెరువులో జరిగే క్రీడలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**సూర్య పెగడపల్లి**



పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ కోసం రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు మూగజీవాల వ్యాధులు నివారణ కోసం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులు, పశువుల యజమానులు ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పశువులకు గాలికుంటు నివారణ కోసం వైద్య సిబ్బంది టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని హేమలత, వినీత్ గోపాలమిత్రులు జానీ పాషా, శంకరయ్య, తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష ఎన్నిక

**- ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన జిల్లా అధ్యక్ష నియామకం కొరకు వేములవాడ పట్ట ణంలో మహాలింగేశ్వర గార్డెన్స్‌లో వేములవాడ నియోజకవర్గ, బ్లాక్ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. దీనికిముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తలతో ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్ ముఖాముఖి సమావేశం నిర్వహించి, జిల్లా అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ మన్నె శ్రీనివాస్ మాట్లాడుతూభారత దేశంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వస్తుం దని అన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,అగ్రనేత రాహులు గాంధీ,కేసీ వేణు గోపాల్ ఏఐసీసీ స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.కార్యకర్తల అభిప్రాయం మేరకు జిల్లా అధ్యక్ష ఎన్నిక ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తతో మాట్లాడి వారి నుండి అభిప్రాయం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.సంఘటన్ సృజన్ అభియాన్ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టంగా బలపరచడం. జరుగు తుందని,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమన్యాయం జరుగు తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో విభేదాలకు తావు లేకుండా ప్రతి కార్యకర్త నాయకుని అందరి సలహాలు సూచనలు అభిప్రాయాలు తీసుకొని అధ్యక్ష ఎంపిక చేయడం జరుగు తుందని పేర్కొన్నారు.బ్లాక్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయం సేకరించడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలోనే భారత్ జోడు యాత్ర విజయవంతం అయ్యిందని, ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## సింగరేణిలో ఈ నెల 20న దీపావళి సెలవు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఈ నెల 20వ తేదీన దీపావళి సందర్భంగా పెయిడ్ హాలీడే ప్రకటిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ లోని అన్ని గనులు మూసివేయబడతాయని తెలిపారు. అత్యవసర కార్మికులకు మాత్రమే వారి అర్హత ప్రకారం మూడు రేట్లు(సాధారణ వేతనాలతో సహా) వేతనాలు చెల్లించబడతాయని తెలిపారు. దీపావళి పిఎల్ ఆర్ బోనస్ ఈ నెల 17వ తేదీన చెల్లించనున్నారు.

## బురదమయంగా పాఠశాల ఆవరణ

**- పట్టించుకోని అధికారులు**

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ సమీపంలో గల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీరు చేరి బురద మయంగా మారింది. అసలే ప్రభుత్వ పాఠశాలల్లో రోజు రోజుకు విద్యార్థుల సంఖ్య పడిపోతున్న నేపథ్యంలో పాఠశాలలో అసౌకర్యాల పట్ల స్థానికులు మండి పడుతున్నారు. కాగా ఈ పాఠశాలలో కేవలం 11 మంది విద్యార్థినులు ఉండగా ఇద్దరు టీచర్లు ఉన్నారు. పాఠశాల ఆవరణ బురదమయం అయినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎంఈవో నాగ భూషణం ను వివరణ కోరగా స్కావేంజర్ ను ఇటీవలే నియమించామని, పాఠశాల ఆవరణలో ఉన్న బురదను శుభ్రం చేయిస్తామన్నారు.

## నిన్న సూపర్ వైజర్...నేడు అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఆర్జీ-2 డివిజన్ వకీల్ పల్లి గనిలో పనిచేసే ఓవర్ మెన్ అంగూరి వంశీ, ఇదే గనిలో అండర్ మేనేజర్ గా నియమితులయ్యారు. ఎన్ సి డబ్ల్యూఏ సూపర్ వైజర్‌గా నిన్నటి వరకు ఓవర్ మెన్ గా ఉన్న వంశీ కి అండర్ మేనేజర్ గా పదోన్నతి లభించింది. దీంతో అధికారిగా మారిపోయాడు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన వంశీ అండర్ మేనేజర్ గా ఎంపిక కావడం పట్ల మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, స్థానిక నాయకులు బాద్రపు ప్రశాంత్, సందవేన కుమార్, బోగే సతీష్ లు హర్షం వెళ్లబుచ్చారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన భూపతిపూర్ విద్యార్థి

**సూర్య, రాయికల్**



మండలంలోని భూపతిపూర్ హై స్కూల్‌కి చెందిన విద్యార్థి సోమ మన్విత్ రెడ్డి అండర్ 14 ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు.స్థానిక స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన మన్విత్ రెడ్డిని స్కూల్ యాజమాన్యం గ్రామ ప్రజలు అభినందించారు. మన్విత్ తండ్రి రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయికి కూడా ఎంపిక అవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భోగ రాజ శేఖర్,విక్రమ్,సత్యరాజ్ పాల్గొన్నారు.

## ఆపన్నులకు అండగా నిలవాలి

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**



ఆర్థికంగా వెనుకబడిన వారికి, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నవారికి స్వచ్ఛంద సంస్థలు, సేవాభిలాషులు అండగా నిలవాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. బుధవారం మూత్ర నాలాల వ్యాధితో బాధపడుతు వ్యాధి చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన చినుమల్ల ప్రసాద్ అనే చిరుద్యోగికి పివి సేవా సమితి సభ్యులు స్పందించి అతడికి నిత్యవసర వస్తువులు, నగదును కమిషనర్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిరుద్యోగి ప్రసాద్ పడుతున్న ఆర్థిక కష్టాలను చూసిన పివి సేవా సమితి సభ్యులు ఆయనను ఆదుకోవడానికి ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఇతరులకు ఆపద వచ్చిందంటే అంటి ముట్టనట్లు ఉండే నేటి కాలంలో ఒకరి బాధను తమ బాధగా ఆలోచించి ముందుకు రావడం సమితి సభ్యుల గొప్పతనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పివి సేవా సమితి అధ్యక్షులు తూము వెంకటరెడ్డి, కార్యదర్శి బత్తుల మనోజ్, బిసి సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఎల్ఐసి డీఓ దేవా సింగ్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, చిలకమారి శ్రీనివాస్, శివమణి, కాసర్ల శ్రీహరి, ఓ%శీ% నమశ్శివాయ, మాజీ సర్పంచ్ పంజాల సుధాకర్, నమిండ్ల రవి, తునికి వసంత్, గౌరీ శంకర్, వేల్పుల ప్రభాకర్, శారద, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియునిక్ కంపెనీ డీజీఎం మల్లేశ్వరరావు మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ పండించే విధానం అనుకూల నెలలు, సాగులో నీటి యాజమాన్యం, అంతర్ పంటలు, ఎకరానికి మొక్కల సంఖ్య తదితర వివరాలను రైతులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు సేల్ అగ్రిమెంట్ అంటే ప్రియునిక్ కంపెనీ ద్వారానే పంట కొనుగోలు చేస్తాము అని అగ్రిమెంట్ అందజేశారు. ఈ కార్యక్రమా నికి, ఎంపీడీ జయ ఏఈఓ ఫజిల్ ,ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ ,ఎంపీడీవో బీరయ్య ,ఎమ్మార్వో ముస్తాక్, ఏ పి ఎం సుదర్శన, నర్సింగం,ప్రియునిక్ కంపెనీ జోనల్ మేనేజర్ రోహిత్,డిహెచ్ఎస్ఓ రాజన్న సిరిసిల్ల లత,హెచ్ ఓ గోవర్ధన్,,ఏఎంసి డైరెక్టర్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మానవ హక్కులపై అవగాహన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ప్రజాసేవలో భాగంగా ఆర్గెవిన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు పోచవేని ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్ర మాలపై అవగాహనను నిర్వహి ంచారు. ఆర్గెవిన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నేషనల్ చైర్మన్ దేవానంద నాయుడు,నేషనల్ సెక్రటరీ భూక్యా శ్రీనివాస్ ఆదేశాల మేరకు నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఆకుల చందు సిరిసిల్లలో సంద ర్శించి పలు సేవ కార్యక్రమాలపై,మానవ హక్కుల విధి విధానాలపై అవ గాహనను కల్పించారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి ఆసుపత్రి యొక్క వివరాలతో పాటు పనితీరును తెలుసుకున్నారు.అనంతరం ఆస్పత్రిలోని పేషెంట్ల యొక్క బాగోగులు తెలుసుకొని పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,ఉపాధ్యక్షులు గొల్లపల్లి మహిపాల్,జిల్లా ఇన్చార్జ్ పంజ బాలరాజు, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి దావీద్,మండల అధ్యక్షులు తిరుపతి,మల్లేశం,పెద్ది శ్రీను,జంక శరత్ కుమార్,రాము తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పై గ్రామ కార్యదర్శికి వినతి

**సూర్య, వీణవంక**



ఇటీవల గ్రామంలో కురిసిన వర్షాలకు డ్రైనేజీలో చెత్త కూరుకుపోయి దోమలు వ్యాపిస్తున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యుఐ విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరపు వెంకటేష్ విజ్ఞప్తి చేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీలలో గడ్డి మొలచి మురుగు నీరు నిల్వ వుండడం ద్వారా దోమలు వ్యాప్తి చెందుతున్నాయని,దీంతో జ్వరాలు ప్రబలే అవకాశము ఉందని, దాని చుట్టూ బ్లీచింగ్ చల్లి సానిటేషన్ చేయాలని కోరారు. బస్తీలలో వీధిదీపాలు అంతరాయం కలిగించకుండా వాటిని గుర్తించి విధి దీపాలను అమార్చాలని కోరారు. అలాగే కుక్కల బెడద పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన బండ కమలాకర్ మూడు రోజుల క్రితం తీవ్ర జ్వరం తో మృతి చెందగా చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మృతుని కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక చేసి ఆదుకున్నారు. ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో కూలర్లను తరలించిన కాంట్రాక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో కూలర్లను బుధవారం కాంట్రాక్టర్ తీసుకెళ్లారు. గత నెల 22న జీఎం కార్యాలయంలో స్టోర్ రూమ్ గా మారిన వరండా అనే కథనానికి అధికారులు స్పందించారు. జీఎం కార్యాలయంలో వేసవి కాలంలో ఏర్పాటు చేసిన కూలర్లు జీఎం కార్యాలయంలోని వరండా లో, ఇతర కార్యాలయాల్లో ఉంచడంతో దుర్వాసన వెదజల్లుతుందని పలు ఫిర్యాదులు వెలువడ్డాయి. దీంతో జీఎం నరేంద్ర సుధాకరరావు కాంట్రాక్టర్ పై ఆగ్రహం వెళ్లబుచ్చారు. గత్యంతరం లేక దీనితో కాంట్రాక్టర్ వ్యాన్ లో ఈ కూలర్లను బయటికి తీసుకెళ్లారు.

- పివిరావుజి, సూర్య, సెంటినరీ కాలనీ

సూర్య ఎఫెక్ట్



# రైతు ఆదాయానికి పాడి పరిశ్రమే బలం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## - జాతీయ ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ ఎం. హరిత

**సూర్య కోనరావుపేట**

రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించి ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.బుధవారం కోనరావుపేట మండలం పల్లిమక్తలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం. హరిత పాల్గొని ,కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. ....రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను రెండవ ఆదాయ వనరుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. "పశుసంపదను కాపాడితే రైతుకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు.జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇప్పటివరకు 200 యూనిట్ల పాడి గేదెలను పంపిణీ చేసినట్లు చెప్పారు. మధ్యమానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి



పరిశ్రమ ద్వారా ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.మల్కపేట రిజర్వాయర్ ద్వారా కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీటిని అందించామని, వచ్చే ఏడాదికి మూడు టీఎంసీల నీటి నిల్వ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.మల్కపేట పనులకు రూ.12 కోట్లు, పల్లిమక్తలో రూ.1.50 కోట్లు, రుద్రంగి సూరమ్మ చెరువుకు రూ.75 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు.పరిసరాలను శుభ్రంగా ఉంచితేనే పశువులు ఆరోగ్యంగా ఉంటాయని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాడి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, తహసీల్దార్ వరలక్ష్మి,, ఎంపీడీఓ శంకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం, నాగరాజు ,నాయకులు నాలుక సత్యం ,గొట్టే రుక్మిణి,బొర్ర రవీందర్ ,కచ్చకాయల బాలరాజు,బాధవేని బాలరాజు,ఉప్పుల గంగయ్య,విజయ్ ,బుర్ర రమేష్ గౌడ్,పాకాల వినయ్ గౌడ్, పశు వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## బహుజనుల రాజకీయ భవితవ్యానికి నాంది బిసి బంద్

### - 18న బందుకు బిసి జెఏసి నేతల పిలుపు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

బహుజనుల శక్తిప్రదర్శనలో ప్రతీఒక్క బిసి బిడ్డ బాగస్వామి కాలని బిసి జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. బుద వారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిసి సంఘాల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. 18న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, వ్యాపారవాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు బందులో పాల్గొంటాయని తెలిపారు. చరిత్రలో మొట్ట మొదటిసారి బిసిలు బందుకు పిలుపునిచ్చారన్న వారు దేశమంతా తెలం గాణవైపు చూసేలా బిసిబందు ఉండబోతుందని స్పష్టం చేశారు. రాజకీయాల్లో బిసిలకు 42శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రాబోయే కాలంలో విద్యా, ఉపాధి అవకాశాల్లో సైతం వాటాకోసం ఉద్యమాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. బిసి బందుకు అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు మద్దతునిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ సైతం ఉద్యమంలో పాలుపంచుకోవాలని నేతలు కోరారు. బిసి ఓట్లతో అగ్రవర్ణాలు సాగిస్తున్న రాజకీయ చదరంగానికి ఈ బందుతో సమాదానం చెప్పాలని బిసిలకు పిలుపునిచ్చారు. బిసిలంతా స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు తాడూరి శ్రీమాన్, నల్లవెళ్ళి శంకర్, బిజెపినేత కావేటి రాజగోపాల్, సిపిఐ నాయకులు తాంద్ర సదానందం, కల్లెపల్లి అశోక్, తోట రాజ్ కుమార్, గుండేటి అయిలయ్య, కందుల సదాశివ్, కలవేణి రవి, సూత్రం పరమేశ్వర్, బొడ్డుపల్లి రాంమూర్తి, కందుల అశోక్, సొన్నాయిటంకం శివ, పొలం సతీష్ యాదవ్, చర్లపల్లి సురేష్ గౌడ్, సురేష్, సింగారపు రవికుమార్, వెండల అంజి, నేరల్ల లక్ష్మయ్య, నవీన్, రమేష్, పడాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలంలోని లస్మక్కపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాలలో గేదజాతి, గో జాతి పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వీణవంక పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, మామిడాలపల్లి పశువైద్యాధికారి డాక్టర్ అభిలాష్ రెడ్డి, విఎల్ఓ భాగ్య, జెవివో స్వప్న, సిబ్బంది గోపాలమిత్రులు బాబురావు, శంకర్, సురేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ శాఖ అధ్యక్షుడు అవార్డుకు డాక్టర్ అనమల్ల నరేష్ ఎంపిక

**సూర్య కరీంనగర్**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) తెలంగాణ రాష్ట్ర శాఖ తరపున కరీంనగర్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అనమల్ల నరేష్ కి "ఉత్తమ స్థానిక శాఖ అధ్యక్షుడు (Best President of a Local Branch Award) పురస్కారం లభించింది అని తెలంగాణ రాష్ట్ర శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవార్డు ప్రదానం కార్యక్రమం 2025 నవంబర్ 2వ తేదీ (ఆదివారం) న కరీంనగర్ బైపాస్ రోడ్డులోని వి-కన్వెన్షన్‌లో జరగనున్న 9వ వార్షిక రాష్ట్ర మండలి సమావేశం (IMA TS 9th Annual State Council Meeting) లో నిర్వహించబడనుంది. IMA తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి. ద్వారకానాథ్ రెడ్డి డాక్టర్ నరేష్ కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా IMA సభ్యులను సమావేశానికి హాజరై నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు డాక్టర్ పొలస రామ్ కిరణ్ (ఆర్గనైజింగ్ సెక్రటరీ - IMATSCON 9వ రాష్ట్ర సదస్సు, మొబైల్: 091 98665 92340) ను సంప్రదించవచ్చని తెలిపారు. IMA కరీంనగర్ శాఖకు "ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (IMA) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రకటించిన "లార్జ్ బ్రాంచ్ కేటగిరీ"లో "ఆల్ రౌండ్ బెస్ట్ బ్రాంచ్ అవార్డు" ను IMA కరీంనగర్ బ్రాంచ్ దక్కించుకుంది. IMA కరీంనగర్ బ్రాంచ్ అధ్యక్షుడు డా. నరేష్ అనమల్ల, గౌరవ కార్యదర్శి డా. ఎస్. నవీన్ కుమార్, ఖజాంచి డా. చి. విజయ్ కుమార్ లను రాష్ట్ర అధ్యక్షుడు డా. డి. ద్వారకానాథ్ రెడ్డి అభినందించారు.

## పిచ్చి కుక్కల స్వైర విహారం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని గ్రామాల్లో పిచ్చికుక్కల స్వైర విహారంతో రోజురోజుకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రివేళల్లో ప్రజలు రోడ్డు పై వెళ్లాలంటే ఇబ్బందితో పాటు బెదురు చెందుతున్నారు. పట్టించుకోని అధికారులతో గతంలో కుక్కలు కరవడంతో మరణాలు సంభవించాయి. ముఖ్యంగా మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం విపరీతంగా చేస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పిచ్చికుక్కలను పట్టు కోవాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఈ గ్రామంలో మరణించిన దాఖలాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గ్రామంలోని కుక్కలను పట్టివేయాలని ప్రజలు కోరుచున్నారు.



## గుడి చుట్టూ నీరు...భక్తులు బేజారు

### - రెండు నెలలుగా నీటిలోనే రేణుక ఎల్లమ్మ గుడి

### - పట్టించుకోని సింగరేణి అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సింగరేణి ప్రభావిత గ్రామమైన లద్నాపూర్ గ్రామ రేణుక ఎల్లమ్మ గుడి నీటిలోనే ఉంటుంది. సింగరేణి కాలువ ను మరలించకపోవడంతో వరద నీరు, పంట పొలాల నీరు ఈ గుడి చుట్టూ చేరింది. గత 10 సంవత్సరాల క్రితం గౌడ కులస్తులు ఈ దేవాలయాన్ని నిర్మించుకున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ గుడి చుట్టూ నీరు చేరడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గుడి లో పూజలు నిలిచిపోయాయి. గుడి పూజారి ఎడ్ల రాజబాపు అతి కష్టం మీద రోజు గుడి లోపలికి వెళ్లి దీపం ముట్టించి వస్తున్నారు. గుడి చుట్టూ భారీగా నీరు చేరడంతో నీరంతా కలుషితమై పాకురు పట్టింది. సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్, తదితరులు ఆరోపిస్తున్నారు. భక్తులు పూజలకు నోచుకోవడం లేదు. గౌడ కులస్తులు తెల్ల కల్లు అమ్ముకోవడానికి అడ్డా లేక ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి నాగుల విష్ణు ప్రసాద్ దరఖాస్తు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నాగుల విష్ణు ప్రసాద్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగుల ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో గత 36 సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని కృషి చేసుకుంటూ పార్టీకి సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాలు పంచుకుంటున్నానని, వివిధ పార్టీ పదవులు చెప్పట్టి ప్రజలకు విశేష సేవలందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, వాటిని వివరిస్తూ ప్రజలతో మమేకం అవడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ప్రజలను పాల్గొనేలా చేసి, కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ సేవలను ప్రజలకు తెలిసేలా చేస్తున్నానని, కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కానీ, రాష్ట్రంలో కానీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పక్షాన ప్రజా జీవితంలో కొనసాగుతున్నాయనితెలిపారు. వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరుగుతుందని, సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా వారితో మాట్లాడి, వారి సమస్యలను తీసుకొని పరిష్కరించే దశగా నా ప్రయత్నం చేస్తున్నానని పేర్కొన్నారు. గత 36 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సేవలు అందించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నియమించాలని కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

## కోనరావుపేటలో పోషణ మాసం కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో సీడీపీవో సౌందర్య ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ....ఆరోగ్యవంతమైన సమాజానికి పోషకాహారం పునాదిగా ఉంటుంది. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. తల్లిపాలు ప్రాముఖ్యత, అనుబంధ ఆహారం అవసరం, రక్తహీనత నివారణకు కావలసిన ఆహార పదార్థాలపై విశదీకరించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతాల వేడుక, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఎమ్మార్వో వరలక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. మదన్ లాల్, హెల్త్ సూపర్వైజర్లు మెర్సీ, సువర్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు గంగాలక్ష్మి, కనకమ్మ, డి-హబ్ కోఆర్డినేటర్ రోజా, దేవిక, ప్రాజెక్టు బ్లాక్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ , నిమ్మ తోటలు పరిశీలన

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలం లోని కాసులపల్లి, పాలితం శివారులో సాగు చేస్తున్న నిమ్మ, పామాయిల్ సాగు చేస్తున్న తోటలను పరిశీలిస్తున్న మండల ఉద్యానవన విస్తరణ అధికారి బోడుకల రాము పరిశీలించారు. దాసరివెంకట రమణారెడ్డి,దాసరి విష్ణు ప్రీతం రెడ్డి సాగుచేస్తున్నటువంటి పామాయిల్ , కొమ్మ గంగాధర్ సాగు చేస్తున్న నిమ్మ తోటలను పరిశీలించి పామాయిల్ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల ఉద్యానవన విస్తరణ అధికారి సూచించారు . ముఖ్యంగా పామాయిల్ పీచు వేరు వ్యవస్థ.వేర్లు వేర్లు పైపైనే ఉంటాయి. మొక్క నాటిన మొదటి సంవత్సరం నుండి ఒక మీటరు రెండో సంవత్సరం రెండు మీటర్లు,మూడో సంవత్సరం మూడు మీటర్లు ఎడం వదిలి అంతర కృషితో పాటు అంతర పంటలు సాగు చేసుకోవాలి .కొత్తగా నాటిన మొక్కల చుట్టూ జనుము, జీలుగా, పెసర, అపరాలను అయిదు నుండి ఆరు వరుసలుగా వితుకోవాలి.దీనితో తేమ



ఆరిపోకుండా ఉంటుంది.వీటిని పూత సమయం లో భూమిలో వేయడం వలన సేంద్రియ పదార్థం పెరుగుతుంది.నాటిన తర్వాత 14 నుండి 18 నెలల వరకు ఎలాంటి పొత్తులు ( ఆడ, మగ పూల గుత్తులు)ఉండకుండా తొలగించాలి.ప్రతి రోజు ప్రతి మొక్కకి 200-400 లీటర్ల పై బడి మొక్క వయస్సు బట్టి నీరందించాలి.రెండున్నర లేదా మూడు సంవత్సరాల వయస్సు గల తోటలలో పరపరాగ సంపర్కానికి ఇలాడోబియస్ కెమెరూనికస్ అనే వీవిల్స్ ని వదలాలి.కాపు కొచ్చిన తోటల్లో ముదురు తోటల్లో గెలలు కోసిన వెంటనే ఆకులను ముక్కలుగా చేసి చెట్ల చుట్టూ వేయాలి.దీనివల్ల ఆకులు మంచిగా చివికి భూమిలో కలుస్తాయి.మట్టలను చాప్ కట్టర్ సాయంతో కత్తిరించి చెట్టు చుట్టూ వేయాలి. పక్వానికి వచ్చిన గెలలను మాత్రమే కోయాలి.పామాయిల్ తోటల్లో ఎప్పుడు తేమ ఉండే విధంగా చూసుకోవాలి.నీరును బిందు సేద్య పద్దతిలో మైక్రో జెట్స్ తో అందించాలి.ఎరువులను బిందు సేద్య పద్ధతి ( ఫర్టిగేషన్) ద్వారా నీరందించాలి. పామాయిల్ సాగు చేసే ఆసక్తిగల రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫొటో తో మీ మండల వ్యవసాయ కార్యాలయం లో లేదా, మీకు అందుబాటు లో ఉన్నా రైతు వేదికకు వెళ్లి ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మీకు ఏదైనా ఉద్యానవన శాఖ సబ్సిడీ ల సమాచారం కోసం బి. రాము 8919896772 సంప్రదించ లన్నారు.వారితో పాటు రైతులు కొమ్మ గంగాధర్, దాసరి రమణా రెడ్డి, తిరుమల ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ రైతులు ఉన్నారు.

# కనీవినీ ఎరుగని రీతిలో 19న దసరా, దీపావళి ఉత్సవాలు

**- సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబాలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి**

**- సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 19న కనీవినీ ఎరుగని రీతిలో దసరా, దీపావళి ఉత్సవాలను సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కానీ ఈ ఏడాది వర్షాల కారణంగా దసరా ఉత్సవాలను నిర్వహించకపోవడం ద్వారా ఆ ఉత్సవాలను దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.



రామగుండం మండలానికి చెందిన ప్రముఖ సినీ, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి, సినీ నటుడు ఆలీ, గాయని గీతా మాధురి, జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం, గోవిందా డాన్స్ గ్రూప్ వారి పాటలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రావణ దహనం, ఆకాశాన్ని అంటుకునేలా బాణాసంచా పేలుళ్లు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఎన్టీపీసీ వారి సౌజన్యంతో నిర్వహించే ఉత్సవాలకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, సింగరేణి రామగుండం ఏరియా 1, 2, 3, అడ్రియాల ప్రాజెక్ట్ కు సంబంధించిన కార్మికులు, అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులు, ఎన్టీపీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిఎం కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏరియా ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్, ఏజీఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ ఎం.రవిందర్ రెడ్డి, జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ రాజు, సిఎంఓఐఏ ప్రతినిధి క్రాంతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు హన్మంతరావు, శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి కొనుగోళ్లు

**-రైతులు “ కాపాస్ “ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి**

**-ఏ జిన్నింగ్ మిల్లులో స్లాట్ బుకింగ్ చేసుకుంటే విక్రయించే తేదీ, సమయం కేటాయింపు**

**-దళారుల సమస్య లేకుండా నేరుగా రైతులే పంట విక్రయించుకునే సౌకర్యం**

**-ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందే అవకాశం**

**-కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇక నుండి పత్తి రైతులు దళారుల సమస్య లేకుండా నేరుగా తాము స్లాట్ బుకింగ్ పద్ధతుల్లో పత్తి పంటను కనీస మద్దతు ధరకు విక్రయించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఇండియా ప్రకటించిన పంటల కనీస మద్దతు ధరల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం “కాపాస్” కిసాన్ యాఫ్ ను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ యాప్ ను రైతులు స్మార్ట్ ఫోన్ లలో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా సమీపంలోని ఏ జిన్నింగ్ మిల్లులో పత్తి విక్రయించాలనుకుంటే ఏ రోజు, ఏ సమయంలో కొనుగోళ్లు చేపట్టడం జరుగుతుందో




స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులకు తెలియజెప్పడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పత్తి రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పత్తి పంట కొనుగోళ్లకు సంబంధించిన ఈ యాప్ గురించి.. స్లాట్ బుకింగ్ పద్ధతి గురించి రైతులకు తెలియజేసేందుకు మండలం లో ప్రచారం నిర్వహించడం కోసం వాల్ పోస్టర్లను అంటించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేసుకునేందుకు రైతులు ఏ. ఎం. సి కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలిత, ఏ. ఎం. సి కార్యదర్శి ఈర్ల సురేందర్లతో పాటు మార్కెట్ కమిటీ కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకొన్న కనకరాజు.

**సూర్య చందుర్తి.**

ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో గత 26సంవత్సరాలుగా పార్టీకి ఎనలేని కృషి చేసుకుంటూ పార్టీకి సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న చందుర్తి మండలం రామన్న పేట గ్రామానికి చెందిన బీమరాజు కనకరాజు కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష పదవి కి దరఖాస్తు చేసుకొన్నట్లు ఓ ప్రకటన లో అయన తెలిపారు. పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటు వివిధ పార్టీ పదవులు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఇప్పటికీ కృషి చేస్తున్నాను. అని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని వివరిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా నమ్మకమై కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానుఅని కాంగ్రెస్ పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ప్రజలను పాల్గొనేలా చేసి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నాను అని కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ సేవలను ప్రజలకు తెలిసేలా చేస్తున్నాను అని కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కానీ రాష్ట్రంలో కానీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కొనసాగుతున్నాను ప్రజా జీవితంలో ప్రజలకు సేవ అందించే ఉద్దేశంతో వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరుగుతుంది అని స్కూల్ ఇండ్లు పర్యావరణ కార్యక్రమాలు ట్రాన్స్ఫర్ట్ వంటి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడానికి అధికారులు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందిఅని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా వారితో మాట్లాడి వారి సమస్యలను తీసుకొని పరిష్కరించే దశగా నా ప్రయత్నం చేస్తున్నాను. కావున నాయందు దయతలిచి గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సేవలు అందించిన నాకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నియమించాలని కోరుచున్నట్లు ఈ సందర్భంగా అన్నారు.

# మహిళలకు వివిధ ప్రభుత్వ సహాయ ఉపాధి స్కీములు ఉపయోగించుకోండి

**- కేవీకే కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, ఏ.పి.ఎం పద్మ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అంతర్జాతీయ గ్రామీణ మహిళా రైతు దినోత్సవాన్ని బుధవారం రామగిరి మండలం లొంకకేసారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగిరి మండలం ఏపిఎం పద్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా , ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ అమనగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం మహిళల సాధికారత కోసం, మహిళల అభివృద్ధి కోసం గ్రామాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి మహిళా రైతులకు వివరించారు. మహిళా రైతులకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి విలువ జోడింపు అంశాల మీద వివిధ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, మాంసం మీద విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ అనే శిక్షణ కార్యక్రమం హైదరాబాద్ లో చేపడుతున్నామని, ఆసక్తిగల మహిళా రైతులు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఏపీఎం పద్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అలాగే వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు చాలావరకు ప్రాముఖ్యత ఇస్తున్నారని, వివిధ శిక్షణా, రాష్ట్ర ప్రభుత్వం వివిధ స్కీముల ద్వారా ప్రత్యేక సబ్సిడీ ద్వారా మహిళల ఉపాధి పెంపొందించుటకు సదుపాయాలు అందిస్తున్నారన్నారు. వీటిని మన మహిళలు సద్వినియోగం చేసుకొని మండలానికి, జిల్లా కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ నవ్య మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి పెంపొందించుటకు కృషి విజ్ఞాన కేంద్రం చేపట్టే కార్యక్రమాలను మహిళా రైతులకు వివరిస్తూ, వీటిని ఉపయోగించుకుంటూ స్వయం సమృద్ధి ఎలా సాధించాలో తెలిపారు. శిక్షణ ఇవ్వడంతో పాటు గ్రామాల్లో కుటీర పరిశ్రమలు స్థాపించే లాగా మహిళలకు సపోర్ట్ చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్.వినోద్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని మహిళలు వ్యవసాయం తో అనుసంధానం అయి ఉన్న ప్రతి ఒక్క మహిళ వారి కుటుంబానికి మరియు గ్రామ అభివృద్ధికి తోడ్పడే అవకాశమే కృషి విజ్ఞాన కేంద్రం వారు చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,విలువ జోడింపు లో భాగంగా మహిళా రైతులు ఒక గ్రూప్ గా ఏర్పడి వారి నైపుణ్యానికి అనుకూలంగా వృత్తి నైపుణ్యత శిక్షణలు తీసుకుంటూ కుటీర పరిశ్రమలు నెలకొల్పేలా కృషి విజ్ఞాన కేంద్రం మహిళలకు తోడ్పడుతుందని వారి సదుపాయాలను మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ స్కీముల ద్వారా అందిస్తున్న ప్రత్యేక సబ్సిడీలను కార్యక్రమాలను మహిళలకు వివరిస్తూ వాటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ శ్రీధర్, విఓ సునీత, మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ, మూడు గ్రూప్ ఏర్పాటు చేసి రెండువ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అదికారి రాజు మాట్లాడుతు మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అన్నారు. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురి అవుతున్నారని సమాజంలో ప్రజలతో విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహన కల్పించాలన్నారు, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలని సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జఠిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు,




సామజిక కారణాలు దోహదం చేస్తాయని మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం, సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారని కాబట్టి మన జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహన కలిగి ఉండి, అప్రమత్తం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చన్నారు. ప్రజ్వల, ఫౌండేషన్ ప్రతినిధులు సిరాజ్, వై. సంజీవులులి మాట్లాడుతు ఈ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయి లు, మహిళలు దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మ బడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 32,000 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగిందన్నారు. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటు న్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా ఆప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహన పొంది ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతు ంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అధారిత అక్రమ రవాణా, చట్టాలు, ఐటీపీఏ, పోక్సో, పీసీఎంఏ, జెజె యాక్ట్, సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ గంగామిషన్ , ప్రజ్వల,ఫౌండేషన్ ప్రతినిధులు ప్రాజెక్టు సంజీవులు కోఆర్డినేటర్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,కామారెడ్డి జిల్లా స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.

## బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

**సూర్య - సుల్తానాబాద్**



యువకులు సెల్ ఫోన్లు వీడి క్రీడల్లో రాణించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి రమేష్ అన్నారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్, పెద్దపల్లి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో బుధవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే పోటీలను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ టి రమేష్ గారు ముఖ్యఅ తిథిగా హజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడు తూ యువ క్రీడాకారు లు ఏ మేరా యువ భారత్ క్రీడా పోటీలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ పోటీలను నిర్వహించారు. కాలేజ్ ప్రిన్సిపల్ జి శ్రీధర్, పెద్దపెల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ ముత్యాల రవీందర్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్య క్రమం లో స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమీర్ శెట్టి తిరుపతి , గట్టపల్లి హైస్కూల్ పి.డి ప్రణయ్, మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, వెంకటేష్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్, అజ్జు, సత్యం ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**-అధ్యక్షులుగా కొట్టే రాయమల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని మున్నూరు కాపు సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో అధ్యక్షులుగా కొట్టే రాయమల్లు, ఉపాధ్యక్షులుగా తోట కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా సైండ్ల సత్యనారాయణ, కోశాధికారిగా చిందం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రేండ్ల రమణయ్య , ముఖ్య సలహాదారులు గా రెండ్ల అశోక్, కార్యవర్గ సభ్యులుగా రెండ్ల వెంకటస్వామి, రెండ్ల శ్రీనివాస్ ,బూస రాజయ్య, రెండ్ల గోపాల్, భూస రమేష్, కొట్టే రాజయ్య, బూస నందయ్య, రెండ్ల శంకరయ్య, రాపెల్లి శంకరయ్య, దాసరి లక్ష్మయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొట్టే రాయమల్లు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన మున్నూరు కాపు సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు కొప్పుల రాజమౌళి, రెండ్ల కుమారస్వామి, చిందం బాపన్న, రెండ్ల కొమురయ్య, మంగళారపు రాజయ్య,బోనాల రాజయ్య, , రెండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గ్రామ పాలన అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీ.పీ.ఓలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయా క్లస్టర్ల వారీగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను రెవెన్యూ అధికారులు జీ.పీ.ఓలకు అందించారా అని ఆరా తీశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ జరపాలని కలెక్టర్ సూచించా రు. భూభారతి చట్టంలోని అన్ని మాడ్యుల్స్ పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే అర్జీలను త్వరగా పరిష్కరించ గల్గుతారని అన్నారు. సాదాబైనమా, పీ.ఓ.టీ లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను కూడా పూర్తి చేయాలని సూచిం చారు. భూ వివాదాలు, ఇబ్బందులను వేగంగా, పారదర్శకంగా పరిష్కరిం చేందుకు వీలుగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని గుర్తు చేశారు. అర్జీలను త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో జీ.పీ.ఓ లు కీలకమైన బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఆయా క్లస్టర్ల గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## పూల తోటలను పరిశీలించిన ఉద్యాన విస్తిరణధికారి

**సూర్య కోరుట్ల రూరల్**



రైతులు వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలతో పాటు పూలసాగుపై దృష్టి సారించాలని ఉద్యాన విస్తిరణ అధికారులు అన్వేష్ అన్నారు. బుధవా రం మండలంలోని జోగిన్ పల్లి గ్రా మంలో తోటలను వారు పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలు సాగుతో తక్కువ కాలంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చునన్నారు. పండగ సీజన్ లో మొక్కలను నాటుకోవటానికి ప్రోత్సాహకంగా ఉద్యాన శాఖ ద్వారా సబ్బిడీ అందిస్తు న్నట్లు తెలిపారు. గులాబీ, బంతి, చామంతి, మల్లె వంటి పూల సాగుకు ఎకరానికి 8,000 వేల రూపాయలు సబ్సిడీ, లిల్లీ, గ్లాడియోలన్ వంటి దుంప జాతి పూలసాగుకు ఎకరానికి నలుపది, వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని, పూలసాగుపై ఆసక్తిగల రైతులు పట్టాదారు. పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా జిరాక్స్, ఒక ఫొటోతో సంబదిత హెచ్ఈవో లేదా, ఏఈవోకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా కూరగాయలు సాగు చేసే రైతులు పందిరి కూరగాయల కోసం , మల్చింగ్ కవర్ కోసం, కూడా సబ్సిడీలు ఉన్నాయని ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ రమేష్**

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాల రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబోయకూడదని ఎస్సై దికొండ రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాహనదారులు వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని తెలిపినారు.ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబోసిన కారణంగా ప్రమాదాలు జరిగితే అట్టి ధాన్యము రాశి యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం కోసం ప్రయాణికుల రాకపోకల కోసం ప్రభుత్వాలు వేసిన రోడ్లపై ధాన్యం ఆరబోసి ఇబ్బంది చేయడం తగదని రైతులు ఇతర ప్రాంతాల్లో ధాన్యం ఆరబోసుకొని సహకరించాలని ప్రమాదాలు జరగకుండా బాధ్యతయుతంగా నడవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రైతుల ముఖ్యంగా డబల్ రోడ్లపై ఒకవైపు ధాన్యం ఆరబెట్టుట కోసం పోస్తున్నారని దానితో ప్రమాదాలు జరిగి కేసుల పాలు కావడం జరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ ఉన్నతాధికారులు సైతం వీటిపై ప్రత్యేక దృష్టి సాధించారని రైతులు అవగాహన పెంచుకొని ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టకూడదని ఆయన అన్నారు.

## మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

**- ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊషన్న పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ మేడి కవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. అనంతరం డాక్టర్ లోకేష్ ప్రాణాంతక జ్వరాలపై అవగాహన కల్పించారు. రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉండే జ్వరాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. వైరల్ ఫీవర్ల కారణంగా శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. జ్వరానికి సొంత వైద్యం చేయకుండా రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుడి తో చికిత్స పొందాలని వెల్లడించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఊషన్న పల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండు గలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు నిట్టూరు విద్యార్థిని ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**



అక్టోబర్ 14న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కబడ్డీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 14 ఇయర్స్ కబడ్డీ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో సిహెచ్. శ్రీజ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి సంగారెడ్డి పఠాన్ చెరువు ఈనెల 16 నుండి 18 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లను న్నారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిట్టూరు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య , పి ఈ టి పిట్ట భాస్కర్ సిఆర్పి కుంబాల సుధాకర్ , ఉపాద్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## తెలుగు యూనివర్సిటీ సాహితీ పురస్కారానికి ఎంపికైన పుల్లాచారి

**సూర్య, హుజురాబాద్**

సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం 2023 సంవత్సరానికి గాను సాహిత్య విభాగంలో ప్రకటించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత రావుల పుల్లాచారి సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య విభాగంలో పద్య గేయ నాటక కథానిక పుస్తక కథానిక తదితర అంశాలలో ఉత్తమ రచనలకు అవార్డులు అందజే స్తారు. ఈ నేపథ్యంలో 2023 సంవత్సరానికి గాను నాటక ప్రక్రియలో రావుల పుల్లాచారి రచించిన రచ్చబండ కు సాహితీ పురస్కారాలు లభించింది. హుజురాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత రావుల పుల్లాచారి ఇప్పటి వరకు వివిధ పత్రికల్లో 50 కి పైగా కథలు రచించగా, 20 నాటికలు, రెండు నాటకాలు రచించారు. నాలోక వ్యాస సంపుటి, వాళ్లు కవితా సంపుటి, బెత్తెడు జాగా కథ సంపుటి ఇప్పటి వరకు ఆయన పుస్తకాలు ప్రచురించబడ్డాయి.

# మీనాక్షి నటరాజ్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

## - సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు
## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య, జగిత్యాల**



సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కట్టుబడి ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఇంకో ఆరు మంత్రి పదవులు ఇవ్వాలని సగానికి ఉన్న బీసీలను ముఖ్య మంత్రి చేయాలని డిమాండ్ చేశారు.చట్ట సభల్లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ ఉన్నప్పుడు 65 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. స్వాతంత్రం పేరుతో దేశాన్ని మూడు ముక్కలు చేసి సామాజిక న్యాయం పేరుతో కేవలం ముస్లిం వర్గానికి మేలు చేసే విధంగా పరిపాలన కొనసాగించి దేశాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అని అన్నారు. ఒకే దేశంలో ఉండే ప్రజలకు ఒకే చట్టం ఒకే జెండా ఉండాలి కానీ భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ విధించి రెండు చట్టాలు రెండు జెండాలు చేసిందని ముస్లింల ఆస్తులకు వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు హిందూ దేవాలయాల ఆసులకు హిందూ బోర్డులు ఎందుకు లేవని హిందూ ఆలయాల ఆస్తుల మీద ప్రభుత్వ యాజమాయిషి చెలాయించడానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నప్పుడు దీని పరిధిలోకి మసీదులను, చర్చిలను ఎందుకు తీసుకురాలేదని అన్నారు. ఇందిరాగాంధీ హయాంలో 1975లో ఎమర్జెన్సీ విధించి 83 లక్షల హిందువులకు మాత్రమే బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి మిగతా మతాల వారికి ఎందుకు చేయించలేదని ఒక వర్గం మెప్పుకోసం మైనార్టీ కమిషన్ ఏర్పడింది తప్ప ఈ దేశంలో మైనార్టీలుగా ఉన్న బౌద్ధులు సిక్కులు జైనులు పారశీకులను ఎందుకు మైనార్టీలుగా గుర్తించి స్థానం కల్పించలేదో సమాధానం చెప్పాలని సామాజిక న్యాయం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య కార్యదర్శి కదారి జనార్ధన్ దళిత మోర్చా మండల అధ్యక్షుడు తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకి టీకాలు...

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామం లో 350 కి పైగా పశువులకి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించడం జరిగింది. పశువైద్యాధికారి డా రవీందర్ పశువుల పెంపకం గురించి పలు సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ఒక అంటువ్యాధి ఇది పికర్నా వైరస్ వల్ల సోకుతుందనీ, ఈ వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువ అయినప్పటికీ పశువుల్లో ఉత్పాదకా శక్తి, పునరుత్పత్తి సమర్థ్యం తగ్గిపోవడమే కాకుండా పాడి రైతులు తీవ్రంగా ఆర్థిక నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి ఎక్కువగా మార్చ్, ఏప్రిల్, ఆగష్టు, సెప్టెంబర్ నెలలలో ఎక్కువగా వస్తుందన్నారు. తీవ్రమైన జ్వరం (104-106 డిగ్రీలు ) వచ్చి పశువులు నిరసించిపోయి.నోట్లో మరియు గిట్టల మధ్యల బొబ్బలు ఏర్పడి అవి 24 గంటలలో చితికిపోయి పొక్కులు పుండ్లు గా మారి నొప్పివలన పశువులు మేత మరియు నీరు తీసుకోక నీరసం వచ్చి చనిపోతాయనీ నోటి నుండి చోంగ కారుతు పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందనీ, గిట్టలలో పుండ్ల వలన ఎడులు వ్యవసాయ పనులు చేయవాని, వ్యాధి సోకిన ఆవుల గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంటాయని ఈ వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే డాక్టర్ నీ సంప్రదించాలని తెలిపారు.పశువుల పాక ని శుభ్రంగా ఉంచాలనీ, 4 నెలలు దాటిన దూడలకు పెద్ద పశువులకి చుడి పశువులకి ఏడాదికి రెండుసార్లు అనగా 6నెలలకి ఒకసారి గా టీకుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాపు చిల్వకోడూరు (వి యల్ ఓ)రవీందర్, మల్లన్నపేట్ (యల్ ఎస్ ఏ)రాజశ్రీ, రవీందర్, నర్సయ్య, నిశాంత్, రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 12 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**- డా సంజయ్ కుమార్**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల మండలం అంతర్గం గ్రామంలో 12 లక్షలతో అంగన్వాడి భవనం నిర్మాణం కోసం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అంతర్గం ప్రైమరీ స్కూల్లో మాజీ రాష్ట్రపతి,భారత రత్న అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో పోషణ మాసం,సీమంతం, అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని, మహిళల చేసిన న్యూట్రిషన్ పిండి వంటకాల స్టాల్‌ను సందర్శించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, ఎమ్మార్వో వరందరన్, ఎంపీడీవో రమాదేవి, ఎంఈఓ గంగాధర్, ఎంపీఓ రవిబాబు, సిడిపిఓ మమత,ప్రిన్సిపాల్ మహిపాల్,డా.ప్రకాష్, టి ఎన్ జి వో నాయకులు నాగేందర్ రెడ్డి, గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఎంపీడీవో మొహమ్మద్ సలీం**

**సూర్య, ఇబ్రహీంపట్నం**



మంజూరు కాబడినటువంటి ఇంది రమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో మొహ మ్మద్ సలీం తెలిపారు. ఈ సంద ర్భంగా మండలంలోని బర్దిపూర్ మూలరాంపూర్ ఎర్దండి గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ లబ్ధిదారులకు సూచించడం జరిగింది. ఇప్పటివరకు మంజూరు కాబడి నిర్మాణాలు చేసు కునేటువంటి లబ్ధిదారులకు అందరికీ కూడా వెంటవెంటనే డబ్బులు ఇప్పిం చడం జరిగిందని కావున నిర్మాణాలు చేపడుతున్న వారందరూ కూడా వీలై నంత తొందరగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటే రావాల్సినటువంటి డబ్బులు తొందరగా ఇప్పించగలమని తెలిపారు.. మేస్త్రీల కొడతా ఇతర కారణాలతో నిర్మాణాలు ఆలస్యం కావద్దని నిర్ణీత సమయంలోపల నిర్మాణా లని పూర్తి చేసుకోవాల్సిందిగా లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ అధికారి రాజ్ కుమార్, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు దివాకర్ ప్రసాద్ మనోజ్ ఉన్నారు.

## ఎంపీడీవోగా శశి కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**సూర్య, పెగడపల్లి**

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి శశి కుమార్ రెడ్డి బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ జిల్లాకు బదిలీ కాగా మల్లాపూర్ మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న పి శశి కుమార్ రెడ్డికి పెగడపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నదీమ్ హుస్సేన్, నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్, ఉప్పు మధు, చింత లావణ్య, మహేష్, కిరణ్ కుమార్, మంజుల అనిత, శంకర్ బాబు, హేమంత్, నరేందర్ ఆంజనేయులు, శ్రీకాంత్, తిరుపతి, ప్రవీణ్, నవీన్ శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ పరిధిలోని రాయికల్ 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు ఎలిగేటి సుజాత,సంపతి రాజేశ్వరిలు మాట్లాడుతూ మొలకెత్తిన గింజలు, ఆకుకూరలు,కూరగాయలు ఎక్కువ మోతాదు లో తీసుకోవాలని,పప్పు దినుసులు,ఐరన్ ఉప్పుని వాడాలని తెలియజేశారు గర్భిణులకు,పిల్లలకు సూచించారు.బెల్లం ఎక్కువ మోతాదులో వాడాలని, ఆకుకూరలలో ఐరన్,విటమిన్,మినరల్స్ ఎక్కువ శాతం ఉంటాయని,అవి జీర్ణవ్యవస్థకు చాలా బాగా తోడ్పడుతుందని అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలతో,పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి,ప్రీస్కూల్ పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల పట్టణ అరవింద్ నగర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణిపేటలో 13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ రాము,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, ఎఈ ధనుంజయ్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ రావు అమర్నాథ్ రెడ్డి,శేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ప్రిన్సిపాల్ తిరుపతి,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్‌లు, నాయకులు,యూత్ నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూకపల్లిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్, డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల కాలని నూకపల్లి లో అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులు,జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరిశీలించారు.అర్బన్ హౌసింగ్ కాలనీ శివారు లో జగిత్యాల డంపింగ్ యార్డును పరిశీలించి,డంపింగ్ యార్డ్ వద్ద నిర్మించే ప్రహరీ నిర్మాణం పనులు పరిశీలించి, డంపింగ్ యార్డ్ వద్ద అకాల వర్షాలు,వరద ప్రభావ ప్రాంతాలలో కల్వర్టు, పైప్ లైన్ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించి, డంపింగ్ యార్డ్ కు ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాల స్థలానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా హద్దుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్ ,కమిషనర్ స్పందన డి ఈ లు మిలింద్, ఆనంద్, ఎ ఈ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, నాయకులు ఖలీల్, రాజు, స్వామి, విజయ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు వచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

**- రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి**

**సూర్య జగిత్యాల అర్బన్**

2024 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలు వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తాం అని రేవా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయం ముందు వంద మంది రిటైర్డ్ ఉద్యోగులు హాజరైనారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గద్ద జగదీశ్వర చారి మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ అందలేదని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు అందక పెన్షనర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని అన్నారు. ఈ విషయమై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవినపెడుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎన్నం రాంరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ బకాయిలు రాక ఇప్పటివరకు రాష్ట్రంలో 16 మంది పెన్షనర్లు చనిపోయారని చాలామంది అనారోగ్యంతో హాస్పిటల్లో డబ్బులు కట్టలేని పరిస్థితిలో దీనావస్థలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెన్షన్లకు రావాల్సిన బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్గనైసింగ్ సెక్రటరీ మామిడాల లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలు వచ్చేంతవరకు పోరాటం చేయాలని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేదామని అన్నారు. కోశాధికారి కనపర్తి దివాకర్ మాట్లాడుతూ బకాయిలు రాక పెళ్లిళ్లు చేయలేక ఇల్లు కట్టుకోలేక అనారోగ్యంతో బాధపడుతున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకి మెమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐల్నేని నరేందర్ రావు, వెంకటరమణ, నసీం అహ్మద్ కటకం ప్రభు, కరుణశ్రీ, రాందాస్, వేణుగోపాల్, విమల, చంద్రమౌళి, చంద్రశేఖర్, దుబ్బయ్య,మదన్ మోహన్ రావు, బాజోజి శ్రీనివాస్, పిన్నంశెట్టి శ్రీనివాస్,మోర గోవర్ధన్,అందే శ్రీనివాస్ బాదం పురుషోత్తం, సత్యనారాయణ రావు, శంకరయ్య, పోచయ్య, ఉదయ్ భాస్కర్, ప్రతాప్,శ్రీపాద వెంకటరమణ, చింతల రవీందర్ రెడ్డి,వై రవీందర్,దొడ్డ సత్యనారాయ, మురళి కృష్ణ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన గుండేటి

**సూర్య ఓదెల**

పెద్దపల్లి ఆర్కే గార్డెన్లో చింతకుంట విజయ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పేర్ల పరిశీలనలో ఇన్చార్జిగా వచ్చిన ఏఐసీసీ తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయకుమార్‌ను కలిసి నామినేషన్ దాఖలు చేసానని ఉండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. ఉద్యమక్కారుడిగా,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ఉద్యమకారులు అందరం కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందని. ఓదెల మండలం నుండి నాకు అవకాశం కల్పించినటయితే శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి మారుమూల ప్రాంతంలో



మారుమూల గ్రామాలలో కెళ్ళి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల పక్షాన చేస్తున్నటువంటి పథకాల గురించి, జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి తెలియజేసి మరొక్క మారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలాగా జిల్లా వ్యాప్తంగా బీసీ బిడ్డగా యాదవుల ముద్దుబిడ్డగా కష్టించి పనిచేస్తానని నాకు ఈ అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ దుదిల్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్కాన్సింగ్, చింతకుంట విజయ రామారావు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి ఒక ఉద్యమకారుడిగా ప్రజల్లోకి మమేకమై పనిచేస్తానని ఆయన అన్నారు.

# నేషనల్ ఛాంపియన్ షిప్ అథ్లెటిక్స్‌లో బ్రౌంజ్ మెడల్ సాధించిన ఆనంది

**- జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడి కూతురు ఆనంది**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లోని కళింగ స్టేడియంలో ఈ నెల 14న నిర్వహించిన 40వ నేషనల్ జూనియర్ ఛాంపియన్షిప్ అండర్ -16 విభాగంలో నల్లవెల్లి ఆనంది మూడో స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించింది. కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ - భారతిల రెండవ కుమార్తె ఆనంది గుండారం గ్రామంలో గల కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. అథ్లెటిక్స్ లో గత కొన్నేండ్లుగా రానిస్తూ.. మెడల్స్ సాధిస్తూ.. ముందుకు సాగుతుంది. తాజాగా భువనేశ్వర్ లో మరోసారి అథ్లెటిక్స్ లో రాణించి మెడల్ సాధించడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ఆనంద్ కోచ్ సుబ్బారావు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సారంగపాణి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆనంది పాల్గొంటున్న టోర్నీల్లో ప్రతిభతో మెడల్స్ సాధించడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఇంకా ఇలా అవార్డులు అందుకోవాలని, పుట్టిన ఊరికి, రాష్ట్రానికి, దేశానికి కూడా పేరు తీసుకువచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి

**- గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్..**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ప్రతి విద్యార్థి పెద్దపెద్ద కలలు కంటూ ఆ కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని గాయత్రి విద్యాసంస్థల చైర్మెన్ అల్లంకీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని అంబిషన్ డే కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. కలాం గారు ఎప్పుడూ చెప్పినట్లు కలలు కనండి... వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్, ఇంజనీర్, న్యాయాధికారి, రైతు ,శాస్త్రవేత్త, పోలీస్ అధికారి, ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 9 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**సూర్యముస్తాబాద్**

ముస్తాబాద్ పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవా రం స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయ న్న సమాచారం మేర కు స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. విభూతి సాయి అనే వ్యక్తి ఇంటిలో 9 క్వింటా ళ్ల పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

# వృద్ధ దంపతుల మరణంతో... గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు

**- డబ్బుకోసం వృద్ధులను హత్య యత్నం**

**- మొదట భర్త మృతి... చికిత్స పొందుతూ భార్య లక్ష్మి మృతి**

**సూర్య గంగాధర**

డబ్బుకోసం వృద్ధ దంపతుల హత్య సంచలనానికి తెరాలేపింది.స్థానికుల వివరాలోకి వెళితే గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో వృద్ధులు శంకరయ్య, లక్ష్మి దంపతులు కష్టపడి జీవనం కొనసాగిస్తూ... ఉండంగా అదే గ్రామానికి చెందిన శివ అనే యువకుడు వృద్ధ దంపతులకు చేదోడు వాదోడుగా సహాయం చేస్తూ నమ్మకం కలిగించుకొని గత అక్టోబర్ 07 వృద్ధుల వద్ద డబ్బు, ఆభరణాలు దొంగిలించే దురుద్దేశంతో వృద్ధ దంపతులకు మత్తు గుళికలు ఇచ్చి సొమ్మను కజేసినట్లు పోలీసులు ధ్రువీకరణ చేశారు. భర్త శంకరయ్య మరణించగా భార్య లక్ష్మి బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తుల సమాచారం. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధ దంపతులకు సహయం చెకపోగా దంపతుల ఆస్తి కోసం మత్తు మందు ఇచ్చి దంపతుల మరణానికి కారణమైన వ్యక్తి ని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజల భద్రతకు సహకరించండి

**- రైతులను కోరిన ఎంపీడీవో మహమ్మద్ సలీం**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రధాన రహదారులపై మొక్కజొన్నలను ఆరబెట్టుకోవడం వలన రహదారుల వెంట ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నందున మండలంలోని సంబంధిత రైతులందరూ ప్రధాన రహదారిపై మొక్కజొన్నలను ఆరబెట్టకుండా వారికి అనువైన ప్రాంతాలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరడం జరిగింది. రహదారుల వెంబడి దాదాపు 70 శాతం రోడ్డులను ఆక్రమించి వాటి పైనే మొక్కజొన్న ఆరబెట్టడం వలన వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పాటు చేయు ఒక వాహనం వస్తే మరో వాహనం వెళ్ళుటకు దారి లేదు ఆ సందర్భంలో మొక్కజొన్న పై నుండి వెళ్లిన వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుచున్నాయి అలా జరగడం వలన చట్ట ప్రకారం సంబంధిత రైతులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారుల ప్రయాణికుల ఆరోగ్య దృష్ట్యా ఆలోచించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సహకరిస్తారని మండలంలోని రైతులను సవినయంగా కోరడం జరిగింది. ప్రధానంగా రోడ్ల మూలమలుపుల వద్ద మరియు కొన్ని ప్రాంతాల్లో మక్కలతోపాటు నడిరోడ్డుపై రాళ్లను కూడా పెట్టడం జరుగుతుందని దానివలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి. ఈ సందర్భంగా రోడ్డుపై మక్కలు ఆరబోసిన రైతులతో మాట్లాడి ప్రజల ఆరోగ్య భద్రతకు సహకరించగలరని ఖాళీ స్థలాలైన మైదానాలలో మొక్కలు ఆరబెట్టుకుంటూ తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కోరడం జరిగింది.

# దాడి కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు

**- రూ.1,000/- జరిమానా**

**సూర్య ధర్మపురి**



కన్నతల్లి, తమ్ముళ్లపై దాడి చేసిన కేసులో నిం దితుడికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 1,000/- జరిమానా విధిస్తూ ధర్మపురి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏగి జాన కి బుధవారం తీర్పు ఇచ్చినట్లు ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంతపూర్ కు చెందిన ఎర్ర కళావతి అనే మహిళ, భర్త మరణించిన తర్వాత తన పెద్ద కుమారుడు అక్షయ్ కుమార్ తరచుగా డబ్బులు అడు గుతూ గొడవలు పెట్టడం, తల్లి, తమ్ముళ్లపై దాడి చేయడం కొనసాగించేవా దని తెలిపిందనీ అన్నారు. అతని వేధింపులు భరించలేక కళావతి తన తల్లి ఇంటికి వెళ్లినట్లుగా తెలిపారు. 4 అక్టోబర్ 2020 న రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో అక్షయ్ కుమార్ తన స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లి, తన తల్లిని, తమ్ముళ్ళు సంజయ్, ఉదయ్ కుమార్‌లను దూషిస్తూ దాడి చేశాడని బాధితురాలు కళావతి ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యా ప్తు జరిపి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానానికి హాజరుపరిచారన్నారు. విచారణ అనంతరం కోర్టు నిందితుడు ఎర్ర అక్షయ్ కుమార్ కు జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటానికి కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, ఎస్ఐ ఉదయ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

# విద్యార్థుల కెరీర్ మార్గదర్శనానికి కౌన్సెలింగ్ అనివార్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గోదావరి ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర స్థాయి సెమినార్ ఇంపాక్ట్ అఫ్ కౌన్సిలింగ్ ఆన్ ఆన్ అకాడమిక్ పెర్ఫార్మన్స్ అండ్ కెరియర్ చాయిస్ ఆఫ్ స్టూడెంట్స్ లో స్పెషల్ ఎడ్యుకేటర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.కౌన్సిలింగ్ ఇంటర్వెన్షన్స్ ఫర్ క్రియేటింగ్ సైకలాజికల్లీ సేఫ్ అండ్ ఇంక్లూజివ్ క్లాస్ రూమ్ ఫర్ చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ అనే అంశంపై చేసిన అట్ల శ్రీనివాస్ రెడ్డి పేపర్ ప్రెజెంటేషన్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం కెరీర్ మార్గదర్శనంలో కౌన్సెలింగ్ పాత్రను లోతుగా విశ్లేషించారు. కౌన్సెలింగ్ ద్వారా ప్రత్యేక విద్యార్థుల భావోద్వేగ స్థితి మెరుగై, వారి విద్యా ప్రగతి జీవిత లక్ష్యాల సాధన సులభమవుతుందని ఆయన వివరించారు. సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలు, అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై విలువైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి డైరెక్టర్ గాజర్ల రమేష్ గారి చేతుల మీదుగా పరిశోధనా పత్రంలతో పబ్లిషింగ్ చేసిన పుస్తకం పబ్లికేషన్స్ సర్టిఫికేట్ ను అందించారు. ప్రొఫెసర్ డా. పి. స్వాతి ప్రొఫెసర్ డా. రామాదేవి డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రెజెం టేషన్‌ను అభినందించారు.